ఆదరణీయం ఆనందం
నవతెలంగాణ
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 02 జూలై 2023

13వ డివిజన్‌లో క్షేత్ర స్థాయి పరిశీలన



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 13వ డివిజన్‌లోని కళ్యాణి నగర్‌లో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులను నగర మేయర్ గుండు సుధారాణి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కాలనీవాసుల ఇబ్బందులను తెలుసుకున్న మేయర్ స్థానికంగా పర్యటించి అధికారులను అడిగి తెలుసుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి, ఏఈ సతీష్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు 12వ డివిజన్ అధ్యక్షుడిగా కాశెట్టి వేణు నియామకం



నవతెలంగాణ-వరంగల్

మున్నూరు కాపు 12వ డివిజన్ అధ్యక్షుడిగా కాశెట్టి వేణు శనివారం నియామక పత్రం అందుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ పోతు కుమార స్వామి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చేతుల మీదుగా డివిజన్ అధ్యక్షునిగా నియమక పత్రం అందుకున్నారు.

అత్యాధునిక పరికరాలతో ఉచిత రోగ పరీక్షలు





గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత అందుబాట్లోకి వైద్య సేవలు

నర్సంపేటలో టీహబ్ ప్రారంభంలో మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-నర్సంపేట

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అత్యాధునిక పరికరాలతో రోగ నిర్ధారణ పరీక్షలు మరింత అందుబాట్లోకి ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి టీ.హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సంపేటలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా టీహబ్ డయాగ్నిస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య హాజరైయ్యారు. మంత్రి హరీష్‌రావు వర్చువల్ ఆన్‌లైన్ పద్ధతిలో ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాట్లోకి తీసుకొచ్చాడన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని వీటి అనుబంధంగా టీహబ్‌ను ఏర్పాటు చేసి 134 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు.ఒక నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడానికి జనం భయపడేవారని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ప్రతి రంగం ముందడుగు వేసినట్లు వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదలకు అందుబాట్లో అత్యాధునిక వైద్యం గ్రామీణ ప్రాంతం వరకు అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ పెను మార్పులో వైద్యులు, సిబ్బంది తమ విలువైన సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. టీహబ్‌ను సమర్థవంతంగా నిర్వహించి కొద్ది గంటల వ్యవధిల్లోనే వైద్య పరీక్షలు చేసి సకాలంలో వైద్యం అందేలా తోడ్పాటు అందించాలన్నారు.ఇకపై పల్లె దవాఖానా నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వైద్యులు రోగ నిర్ధారణ పరీక్షలు చేయడానికి టీహబ్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు టీహబ్‌ను మరో బహుమతిగా అందజేశారన్నారు.

త్వరలోనే జిల్లా ఆసుపత్రి ప్రారంభించుకబోతున్నామని తద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేదలకు అందుబాట్లోకి రానుందని సంతృప్తి వ్యక్తం చేశారు. టీహబ్ డయాగ్నిస్టిక్ సెంటర్‌లో రోగ నిర్ధారణ పరీక్షలు అయ్యాక నాణ్యమైన వైద్యం అందడానికి అన్ని రకాల మౌళిక సదుపాయాలకు కల్పిస్తామన్నారు. నర్సంపేటలో టీహబ్ ఏర్పాటు చేయడంపై సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, ఆర్డీవో సీ.శ్రీనివాసులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ పీ.గోపాల్, ఆర్ఎంవో మనోజ్‌లాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, ఎంపీపీ, జెడ్పీటీసీలు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టుందరికీ ఒకే దఫాలో ఇళ్ల స్థలాలు

మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులందరికీ ఒకే దఫాలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ స్పష్టం చేశారు. వరంగల్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన ఇళ్ల స్థలాల విషయంపై చర్చించేందుకు గ్రేటర్ వరంగల్ సిక్స్‌మెన్ కమిటీ సభ్యులు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో హైదరాబాద్ మీడియా అకాడమీ కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఫొటో, వీడియో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశాల వివరాలను అల్లం నారాయణకు వివరించారు. రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే విషయంపై వివరంగా చర్చించారు.

రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల జాబితాను వెంటనే తయారు చేయాలని సిక్స్‌మెన్ కమిటీని ఆయన సూచించారు. విధి విధానాలను ప్రకటించి రెండు మూడు రోజుల్లోనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి ప్రభుత్వానికి అందించాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి పరిశీలించి, ఆయా సర్వే నంబర్లతో సహా జాబితాను రూపొందించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని చెప్పారు. వారం పది రోజుల్లో ఈ పని అంతా పూర్తి చేసి.. తుది జాబితా అందిస్తే అందరికీ ఒకే దఫాలో ఇళ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తానని అల్లం నారాయణ అన్నారు.

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన వారిలో సిక్స్‌మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, సభ్యులు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి సదయ్య, టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, ఏకశిల హౌసింగ్ సొసైటీ సలహాదారు అనిల్ కుమార్ ఉన్నారు.

పంతులమ్మల పంచాయతీలో ఇన్చార్జి హెచ్‌ఎం చంద్రకళ సస్పెన్షన్

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుల పంతులమ్మల పంచాయతీలో ఇన్చార్జి హెచ్‌ఎం అంబాల చంద్రకళను డిఇఓ హైదర్ హై సస్పెన్షన్ చేశారు. 'రచ్చ కెక్కిన పంతులమ్మల పంచాయతీ' కథనాన్ని నవతెలంగాణలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పందించిన డీఈవో హైదర్ హై సమగ్ర విచారణ జరిపి తోటి ఉపాధ్యాయులు, పిల్లలతో గొడవలు జరిగిన విషయంపై అంబాల చంద్రకళను సస్పెన్షన్ చేసినట్లు డీఈవో తెలిపారు. ఆమె సస్పెన్షన్తో పంతులమ్మల పంచాయతీకి తెరపడినట్లు అవుతుందని సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి తెలపడం గమనార్హం. తల్లిదండ్రులలో ఆందోళనకు కూడా పోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్షలు

పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేటలోని 26 సెంటర్‌లలో నిర్వహించిన గ్రూప్-4పరీక్షలు శనివారం ప్రశాంతంగా సాగాయి. మండంలోని బిట్స్,జయముఖీ, పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 11,840మందిఅభ్యర్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరు అయ్యారు. టీఎస్‌పీఎస్, రెవిన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణలో పరీక్షా కేంద్రాల వద్ద పలు రకాల చర్యలు చేపట్టారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య బిట్స్ కళాశాలలోని నాలుగు సెంటర్‌లను సందర్శించారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకిచ్చిన ఓఎంఆర్ ప్రశ్నాపత్రాలను పరిశీలించారు. పట్టణంలో అంబేద్కర్ సెంటర్, పాకాల సెంటర్, బస్టాండ్ సెంటర్‌లలో రెవిన్యూ శాఖ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసింది. వివిధ ప్రాంతాలల నుంచి వచ్చిన అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలకు సంబంధించి సమాచార సేవలను అందించారు. పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.

పరీక్షా కేంద్రం గుర్తింపులో అభ్యర్థుల పరేషాన్

39 మంది అభ్యర్థుల గైర్హాజరు

ఆలస్యంగా రావడంతో నలుగురు విద్యార్థుల అనుమతికి నిరాకరణ

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏసిపి శివరామయ్య

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూపు 4 పరీక్షల్లో శాయంపేట మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలకు పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడంతో, వరంగల్ ఉమ్మడి జిల్లాలో శాయంపేట గ్రామాలు మూడు ఉండడంతో పరీక్ష రాసే విద్యార్థులు తికమకపడ్డారు. హనుమకొండ కు చెందిన సంద్రగిరి చైతన్య, ఉప్పల్ కమలాపూర్‌కు చెందిన తాళ్లపల్లి సతీష్, రాయపర్తి మండలానికి చెందిన వెల్లపు మహేందర్, హనుమకొండ కుమార్ పల్లికి చెందిన రాచమల్ల శ్రీవాణిలకు శాయంపేట మండల కేంద్రానికి చెందిన నవోదయ పాఠశాల పరీక్ష కేంద్రం అలాట్ అయ్యింది. విద్యార్థులు సందిగ్ధంలో హనుమకొండ పట్టణంలోని హంటర్ రోడ్ శాయంపేట నందు పరీక్ష కేంద్రం కేటాయించబడిందని తిరగగా, శాయంపేట మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలగా గుర్తించారు. 35 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రానికి చేరుకోగా ఉదయం 10:00 కావడంతో పోలీసులు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్షా కేంద్రాన్ని గుర్తించడానికి సరైన ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 35 కిలోమీటర్లు ప్రయాణం చేసి అతి కష్టం మీద పరీక్ష కేంద్రానికి రాగా ఆలస్యంగా వచ్చారని అనుమతించకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. 9 గంటల 45 నిమిషాల లోపు వచ్చిన విద్యార్థులను మాత్రమే పరీక్షా కేంద్రంలోకి పోలీసులు అనుమతించారు. పరీక్ష కేంద్రం గుర్తించడంలో విద్యార్థులు పరేషాన్ అయ్యారు. పాఠశాలలో 120 మంది విద్యార్థులను గ్రూప్ 4 పరీక్షలకు కేటాయించగా పరీక్షా కేంద్రం గుర్తించడంలో విద్యార్థులు కన్ఫ్యూజ్ అయి కేవలం 77 మంది విద్యార్థులు హాజరు కాగా, 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని పరకాల ఏసీపీ జె.శివరామయ్య సందర్శించి భద్రతా చర్యలను పరిశీలించారు. ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించారు. పరీక్ష రాసిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఎస్సై వీరభద్రరావు ఉచితంగా అందజేశారు. గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపించుకున్నారు.

గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం ఉదయం జరిగిన గ్రూప్-4 మొదటి సెషన్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కాలేజి, తేజస్విని (గాంధీ) జూనియర్ కళాశాల, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ జంగేడు లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 4 పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ,అభ్యర్థుల హాజరు వివరాలు, బబ్లింగ్ చేసే విధానంలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించారు. టీఎస్పీఎస్సీ నిబంధనలకు అనుగుణంగ పరీక్షలు నిర్వహించాలని ముఖ్య పర్యవేక్షకులకు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్‌లో జరిగే పేపర్-2 పరీక్షను కూడా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్ పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ సూచించారు.



ప్రాణాలు నిలబెట్టే కనిపించే దేవుళ్లు వైద్యులు

వరంగల్ పోలీసుకమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-మట్టెవాడ

సేవ దక్పథంతో ఎంచుకొనే ఏకైక ప్రొఫెషనల్ ఏదైనా ఉంది అంటే అది కేవలం వైద్యమే అని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ వరంగల్ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కాళీ ప్రసాద్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన వైద్యులను ఉద్దేశించి మాట్లాడారు. వైద్య నారాయణ హరి అని అనే పేరును వైద్యులు సార్థకం చేసుకోవాలని అన్నారు. వైద్యాన్ని వ్యాపారంగా చూడకూడదని సూచించారు. ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం దక్కాలంటే డబ్బు ప్రధానం అయినప్పటికీ డబ్బే పరమావధిగా భావించి పక్క వారు పక్క దారిలో సంపాదిస్తున్నారని వారి మాయలో పడకూడదని మన ధర్మం ఏంటి అనేది ఎవరికి వారు ప్రశ్నించుకోవాలని సూచించారు. ఎవరైనా దురుద్దేశంతో వైద్యులను ఇబ్బంది పెట్టిన ఆసుపత్రుల పై దాడులు చేసిన పోలీసులు ఊరుకోరని వైద్యులకు రక్షణగా ఉంటారని అన్నారు. సమాజంలో ప్రజలు ప్రత్యక్షంగా చేతులెత్తి మొక్కేది వైద్యులకు మాత్రమే అని అందుకు తగ్గట్లుగా వైద్యులు తమ తమ బాధ్యతలను నెరవేరుస్తూ ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఎంజిఎం సూపరిండెంట్ వి చంద్రశేఖర్, వరంగల్ జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, కస్తూరి ప్రమీల, మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షులు డా వద్దిరాజు రాకేష్, కార్యదర్శి సనత్ కుమార్, ట్రెజరర్ అజిత్ మహమ్మద్,అశోక్ రెడ్డి, ఆనంద్ బొక్రే, శేషుమధవ్,విజయ్ చందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి అన్నమనేని గోపాలరావు



నవతెలంగాణ-హనుమకొండ

రాబోయే వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి అన్నమనని గోపాల్ రావు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో టిఎస్ ఎన్ఎడిసిఎల్ సియండి అన్నమనేని గోపాల్ రావు రైతులకు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ భద్రతా సూచనలు చేసారు. వర్షాకాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్నందున రైతులకు, విద్యుత్ వినియోగదారులందరికీ విద్యుత్ ప్రమాదాల నివారణ సూచనలు వివరించారు. ప్రధానంగా రైతులు, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణ సూచనలు అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరుబయట విద్యుత్ స్తంభాలను కూడ తాకవద్దని రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లవద్దని మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలని స్టార్టర్ డబ్బాలు ఇనుపవి కాకుండా ప్లాస్టిక్ పివిసి డబ్బాలను ఏర్పాటు చేసుకోవలని సూచించారు. వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని మరియు వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియ చేయాలని తెలిపారు.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకో వద్దని షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని కర్ర, ప్లాస్టిక్ లాంటి వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమని అన్నారు. ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వాడుతున్నప్పుడు కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమర పాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ ఉండాలని విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వ్‌లు తాకడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మోటారు మరియు పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే స్వంతంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం జరగవచ్చు. రైతులు/వినియోగదారులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లు మరియు సర్వీస్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి, వాటిని తాకకుండా దూరంగా నడవాలని రైతు సోదరులు తమ పంటలను వన్యప్రాణులు, గ్రామీణ వినియోగ దారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బందికి లైన్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సబ్‌ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. గ్రామ పంచాయితీలో సెక్షన్ ఆఫీసుల్లో ప్రదర్శించిన వారి మొబైల్ నంబర్లను తమ దగ్గర ఉంచుకోవాలన్నారు.విద్యుత్ సంబంధిత సమస్యలకు, ఫిర్యాదులు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నెంబరు.1800 4250028కు లేదా 1912 కు ఫోన్ చేయాలని అన్నమనేని గోపాల్ రావు కోరారు.

జూన్ నెల మెరుగైన ఫలితాన్ని సాధించాం

బొగ్గు ఉత్పత్తి 81 శాతం, రవాణా 70 శాతం

జూలై లక్ష్యం 3.38 లక్షల టన్నులు

ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావు



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జూన్ నెలలో భూపాలపల్లి ఏరియా కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 81శాతం, రవాణాలో 70శాతం సాధించి, గతంలో కంటే మెరుగైన ఫలితాన్ని రాబట్టామని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని జి ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా కు ఎంత ప్రయత్నం చేసినా లక్ష్యసాధనకు ఏదో ఒక రూపంలో అడ్డంకి తలెత్తుతుందని వాపోయారు. ఏరియాలోని కేటికె-8 గనిలో ఆదిత్య కంపెనీకి అప్పగించిన కాంట్రాక్టు బొగ్గు ఉత్పత్తిలో విఫలం అవడం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో భూసేకరణ ప్రక్రియ తీవ్ర జాప్యం,అవరోధాల వల్ల ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి త్రీ గని భూ సేకరణకు రైతుల సహకరించకపోవడం, వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ గనికి రామప్ప దేవాలయం పరిసర ప్రాంతం కావడం, ఏరియాలో ఉన్న గనుల కాలపరిమితి దగ్గర పడడం తదితర అంశాలతో ఏరియా మనుగడ ముడిపడి ఉందని, దానికోసం దానికోసం స్థానిక రైతులు స్థానిక రైతులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సామాజిక పోరాట పోరాట యోధులు దష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జూలై నెల లక్ష్యం యాజమాన్యం 3.38 లక్షల టన్నులుగా నిర్దేశించిందన్నారు. రానున్న రోజుల్లో లక్ష చేదనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఏజీఎంలు రామలింగం, జోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, సీనియర్ శ్యాం ప్రసాద్, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తతరలింపు వాహనాలకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్స్

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

చెత్త తరలింపు వాహనాలకు ఆర్.ఎఫ్ఐడీ (రేడి యో ఫ్రీక్వెన్సీ ఐడెంటిటీ)ట్యాగ్ లను అమర్చా లని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారు లను ఆదేశించారు.శనివారం రాంపూర్ డంప్ యార్డ్ లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమి షనర్ చెత్త తరలింపు వాహనాల సమాచారం నమోదు అవసరం లేకుండా, బరువును ఆటో మేటిక్ గా కొలిచేలా,గుర్తింపు జరిగేలా చిప్ తో కూడిన ట్యాగ్ లను వాహనాలకు అమర్చడం తో పాటు జి.ఐ పైపులతో కూడిన స్ప్రింకర్లను ఏర్పాటు చేయా లని,డంపింగ్ యార్డ్ ను అయిదు విభాగాలుగా చేసి సోమవారము నుండి రోజుకు ఒక ప్రాంత ములో చెత్తను డంపింగ్ చేయుట మరియు రోజు వారీగా చెత్తను ప్రాసెస్ చేసేలా ప్రణాళికలు రూపొందించి అమలు పరచాలని అన్నారు. పోత న డంప్ యార్డ్ ను సందర్శించిన కమిషనర్ 10-15 రోజుల్లో పెండింగులో ఉన్న పనులను పూర్తి చేసి డంప్ యార్డ్ కొనసాగేలా చూడాలని,ల్యాండ్ మార్ట్ పనులను, మోడల్ స్మశాన వాటిక నిర్మా ణపు పనులను వేగవంతం చేయాలని అధికారు లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఏ.ఈ సంతోష్, సానిటరీ ఇన్స్పెక్టర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కెరీర్‌గా ఎంచుకుంటే ఉన్నత శిఖరాలే

ఐ సి ఏ ఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికష్ణ

75 వసంతాలు పూర్తి చేసుకున్న చార్టెడ్ అకౌంట్ డే

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సిఎ రాయబారాపు హరికృష్ణ అధ్యక్షతన 75 వ ఛార్టర్డ్ అకౌంటెంట్ డే వేడుకలు శనివారం ఐసిఎఐ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ రాయబారపు హరికష్ణ జెండా ఎగరవేసి సీఏ అభ్యసిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 ఫస్ట్ జూలై పార్లమెంట్ చట్టం ద్వారా చార్టెడ్ అకౌంట్ బిల్లును ఆమోదించిందని తెలిపారు. అనంతరం చార్టెడ్ అకౌంట్ ఆక్ట్ ద్వారా ప్రభుత్వ రంగ డైరెక్టర్లు, 62 మంది సెంట్రల్ కౌన్సిల్ మెంబర్లతో కొనసాగుతుందని తెలిపారు. ఇది భారతదేశంలోని 164 బ్రాంచ్ లతో పాటు ఇతర దేశాలలో కూడా సేవలందిస్తున్నట్లు ఆయన అన్నారు. భారతదేశ జనాభాలో చార్టెడ్ అకౌంట్ ఉత్తీర్ణులై సేవలందిస్తున్న వారి సంఖ్య మూడున్నర లక్షలు ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి తరుణంలో చార్టెడ్ అకౌంట్ కు ఇప్పటికీ డిమాండ్ పెరుగుతూనే ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కోర్సు కు సంబంధించి జీపిటి లో గూగుల్లో సెర్చ్ చేసినట్లయితే హాటెస్ట్ కోర్స్ గా చూడవచ్చని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త సిలబస్ ను ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని 2024 సంవత్సరంలో ప్రారంభమవుతుందని తెలిపారు. జాతీయ అభివద్ధిలో చార్టెడ్ అకౌంట్ లో పాత్ర గణనీయమని దీనికి అనుగుణంగానే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో ప్రభుత్వాలకు ఎంతో మేలు జరుగుతుందని తద్వారా వీటి సంఖ్య దినదినాభివద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ లో 150 మంది చార్టెడ్ అకౌంట్లు వరంగల్ నగరంలో సేవలందిస్తున్నట్లు వీరందరి సహకారము తోనే వరంగల్ బ్రాంచ్ కొనసాగుతుందని దీనికి ఢిల్లీలో ఉన్న ప్రధాన కార్యాలయానికి అనుసందంగా వ్యవహరిస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు.

75 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సీఏ విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 9, 10 ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు కెరీర్ కౌన్సిల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 13 14 వ తేదీల్లో టాక్స్ క్లినిక్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రెండు రోజులు పూర్తిగా ఉచితంగా సలహాలు సూచనలు అందించి టాక్స్ చెల్లింపుదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు టాక్స్ నిపుణులచే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. దీనితో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు టాక్స్ చెల్లింపు విషయములో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసి తోడ్పాటునందించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సీఏ రయబారపు హరికృష్ణ సీఏ డే సందర్భంగా సీఏ జెండా అగురవేసి, సీఏలకి, సీఏ విద్యార్థులకి సీఏ డే శుభాకాక్షలు తెలిపారు.

పురిట్లోని ఆడ శిశువు ఆసుపత్రిలో మాయం

ఆర్థిక స్తోమత లేని లేని కారణంగా అప్పగింత

తండాలో విచారణ చేపట్టిన ఐసిడిఎస్ యంత్రాంగం



నవతెలంగాణ- నెక్కొండ రూరల్

నాలుగో సంతానంగా ఆడ శిశువు జన్మించడంతో ఆ కుటుంబం పోషించే ఆర్థిక స్తోమత లేదనే కారణంతో శిశువును పురిట్లోనే వేరొకరికి అప్పగించిన సంఘటన నెక్కొండ మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఐసిడిఎస్ యంత్రాంగం, గ్రామస్తులు ద్వారా అందిన వివరాలు ప్రకారం నెక్కొండ తండా గ్రామపంచాయతీలో బోడ స్వామి- అనూష దంపతులకు ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉండగా నాలుగో కాన్పు కోసం అనూషను జూన్ 20న వరంగల్లోని సీకేఎం ఆసుపత్రిలో చేర్పించారు. ఈ నెల 24న నాల్గవ కాన్పులో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆసుపత్రి యంత్రాంగం జూన్ 28న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా ప్రసవానికి వెళ్ళిన తల్లి ఒంటరిగా ఇంటికి తిరిగి వచ్చింది.

గ్రామస్తుల ద్వారా ఐసిడిఎస్ యంత్రాంగానికి సమాచారం చేరడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ వాసంతి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ప్రశాంతి సంయుక్తంగా అంగన్వాడీ టీచర్ సరస్వతితో కలిసి తండాలో శనివారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో బోడ స్వామి-అనూష దంపతులకు 8 ఏళ్ల గణేష్ 4 సంవత్సరాల మల్లీశ్వరి, రెండున్నర సంవత్సరాల లోకేశ్వరి ఇప్పటికే ఉండగా నాలుగవ కాన్పులో మరో ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు తెలిసింది. అయితే ఈ చిన్నారిని పోషించే ఆర్థిక స్తోమత లేక ఆలోచిస్తున్న తరుణంలో శిశువుని మధ్యవర్తుల ద్వారా ఆసుపత్రిలోనే మరొకరికి అప్పగించి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. శిశువు ఆచూకీ కనిపెట్టే విషయంలో ఉన్నామని సంబంధిత యంత్రాంగం విలేకరులకు తెలిపారు. ఇప్పటికి కేసు నమోదు కాలేదని, దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసేలా పోలీసు యంత్రాంగం ఉన్నట్లు సమాచారం.

కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రాజేష్‌కి సీఐగా పదోన్నతి

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట్ ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి రాజేష్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన రాజేష్ వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం రాజేష్ భుజాలపై పోలీస్‌కమిషనర్ చేతులమీదుగా నక్షత్రాన్ని అలంకరించి అభినందించారు. 2012 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన రాజేష్ లింగాలఘనపూర్, నర్మెట్ట,జనగాం,రఘునాథ్‌పల్లిలో ఎస్ఐగా పనిచేశారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని సీపీ అన్నారు.



నవతెలంగాణ

హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి

ఆదివారం 2 జూలై 2023

భూపాలపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతగా ముగిసింది. జిల్లా కేంద్రంతో పాటు ఘనపురం, మహాదేవ్ పూర్ లోని పలు పరీక్షా కేంద్రాలను ఎస్పి పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.



ఎయిర్‌టెల్ ప్రమాద బీమా చెక్కు అందచేత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన పసు నూరి పూర్ణచందర్ కుటుంబ సభ్యులకు ఎయిర్‌టెల్ పేమెంట్‌బ్యాంకు నుండి నామినీకి రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశా రు. వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ మండలం కరుణాపురంకు చెందిన పసునూరి పూర్ణచందర్ (36) అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతిచెందాడు. పూర్ణచందర్ ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్‌లో ప్రమాద బీమా పథకాన్ని రూ.699లు చెల్లించి తీసుకోవడంతో ఈ దుర్ఘటన జరిగిన తర్వాత ఎయిం టెల్ పేమెంట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ గూడూరు విజేందర్, జోనల్ మేనేజర్ శంకర్ లిక్కి, నర్సింగరావు, కస్టమర్ ఆఫీసర్ కుమారస్వామి మృతుడి కుటుంబాన్ని సంప్రదించి వారికి రావాల్సిన రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుడి భార్య పసునూరి అనూషకు అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తక్కువ ప్రీమియం ఉన్నటువంటి ప్రమాద బీమాలో నమోదు చేసుకొని కుటుంబాన్ని ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకునేలా ఉండాలని సూచించారు.

రెహానాబేగంకు వృక్షశాస్త్రంలో డాక్టరేట్

నవతెలంగాణ-కేయూ క్యాంపస్ / పర్వతగిరి



కాకతీయ విశ్వవిద్యాలయంలోని వక్షశాస్త్ర విభాగంలో పర్వతగిరి మండలానికి చెందిన షేక్ రెహనా బేగంకు డాక్టరేట్ ప్రదానం చేసినట్టు పరీక్ష నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి ప్రకటించారు. రెహానా వృక్షశాస్త్రంలో ప్రొఫెసర్ ఎం.సురేఖ పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథం అయిన 'స్టడీస్ ఆన్ డైవర్సిటీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్అర్బాస్కులర్ మైకోరైజల్ ఫంగీ ఇన్‌వేస్ట్ ల్యాండ్స్ ఆఫ్ కోల్ మైన్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్' అనే అంశం పైన తన పరిశోధనలు పూర్తి చేశారు. అంతేకాకుండా యూరప్‌లోని హంగేరిలో సెంట్ఇస్తవాన్ యూనివర్సిటీలో పరిశోధన పూర్తి చేసుకొని పలు అంతర్జాతీయ మాధ్యమాలలో పరిశోధన పత్రాలను ప్రచురించారు. రెహానా వరంగల్ లోని పర్వతగిరి గ్రామానికి చెందినవారు. భర్త షేక్ హుస్సేన్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. తన పరిశోధనలను ఇలాగే కొనసాగిస్తూ వ్యవసాయరంగంలో తన పరిశోధన ఫలితాలను రైతుల అభివృద్ధికి తోడ్పడేలా చేయడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. దీనికి గానూ రెహానాను వృక్ష శాస్త్ర అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకేతర బందం, విద్యార్థులు, స్నేహితులు,మరియు కుటుంబ సభ్యులు అభినందించారు.

ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-హనమకొండ చౌరస్తా



జాతీయవైద్యుల దినోత్సవం సందర్భంగా హరి హస్పిటల్ సీఎండి డాక్టర్ డి.శ్రవన్ కుమార్ (జనరల్ మెడిసిన్ ఎమ్డీ)లను ధీంబాయ్ టీవీ సీఈవో, తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ జాతీయ కౌన్సిల్ పార్మర్ మెంబర్ వేముల సదానందం నేత శనివారం పుష్పగుచ్చాలు అందజేసి శాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 80 ఏళ్ల వయస్సులో పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన,భారత రత్న అవార్డ్ గ్రహీత డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ 1 జూలై 1882లో జన్మించారు.1 జూలై 1962 లో అదే తేదీన మరణించారు. ఈ రోజును పురస్కరించుకొని భారతదేశంలోజాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారు.పునర్జన్మను ప్రసాదిస్తూ సమాజంలో ప్రత్యక్ష దైవాలుగా పిలవబడుతున్న వైద్యులు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్‌ని ఆదర్శంగా తీసుకొని నిస్వార్థ సేవలు అందించాలని ఈ సందర్భంగా వేముల ఆకాంక్షించారు. మానవాళికి మీరు చేస్తున్న సేవలకు వేముల ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు కష్టపడి ప్రాణాల్ని కాపాడుతున్న వైద్యులందరికీ వేముల డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డికే హరి పాల్గొన్నారు.

విద్యార్థి దశనుండే అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని శ్రీసాయి విజ్ఞానభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామలశశిధర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ వైద్యుల ది నోత్సవం సందర్భంగా శనివారం కాశిబుగ్గ లోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో విద్యార్థులే వైద్యులుగా మారి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళతో సమానమని వారిని గౌరవించవలసిన బాధ్యత మ నందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ముస్కురోజా, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ మోహన్‌రావుకు సన్మానం

వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో తెలంగాణ మెడికల్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు, మెడికల్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ వి.మోహన్‌రావును పీసీసీ కార్యదర్శి మీసాలప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ మోహన్ రావు అట్టడుగు వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందేలలాజర్, మడిపల్లి లేవి, కూచనరవీందర్, ఐత సురేష్, అమతరావు,అరవింద్, చంద్రమౌళి, రమేష్, రాజు, వినయ్, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన రైల్వే జేఏసీ నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ శంకుస్థాపనకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 8న తెలంగాణ రాష్ట్ర రెండోవ రాజధానిగా పేరు గాంచిన వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాజీపేటకు విచ్చేస్తున్నందుకు, వ్యాగన్‌రిపేర్ వర్క్ శంకుస్థాపన కోసం కృషి చేసిన కేంద్ర టూరిజం, కల్చరల్ మంత్రి కిషన్‌రెడ్డి ని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం తెలంగాణ రైల్వే జేఏసీ కమిటి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ కాజీపేట రైల్వేవ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ శంకుస్థాపన కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తీసుకు రావడం శుభ పరిణామమని, సౌత్ సెంట్రల్ రైల్వేలోని ఆరు డివిజన్లలో సబ్‌డివిజన్ అయిన కాజీపేట రైల్వే జంక్షన్ 46.8 శాతం లాభాలను ఇస్తుందని, గత 30 ఏళ్లుగా కాజీపేట జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలనేది ప్రజల కోరిక, కాజీపేటను రైల్వేడివిజన్‌గా వీలైనంత త్వరగా ప్రకటించాలని కోరడం జరిగిందన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిరంతర నినాదామని దేశంలో కోచ్‌ఫ్యాక్టరీ అవశ్యంఏర్పడినట్లైతే తప్పకుండా కాజీపేటలోనే ఏర్పాటు చేయాలని, కాజీపేట లో నెల కోల్పోతున్నటువంటి రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్, వ్యాగన్ మ్యాన్‌ఫాక్చర్ కర్మాగారంలో స్థానిక నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ విషయం లో కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కాజీపేట రైల్వే జంక్షన్ విషయంలో దశలవారిగా అభివద్ధి పనులు చేపడతామని త్వరలో మరొక మంచి శుభవార్త తెలియజేస్తామన్నరు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు, కో-కన్వీనర్లు పాక వేదప్రకాష్, శ్రీనివాస్, అనుమాల శ్రీనివాస్, మూర్తి, మాధవరావు, వైస్ చైర్మన్లు సంతోష్ కుమార్, శ్రీనివాస్, భాస్కర్, ప్రవీణ్ కుమార్, రామగిరి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం

కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నూతనంగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డిప్యూటీ ఇన్స్‌స్పెక్టర్ సైదిరెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ హరికొట్ల రవి ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్‌తో రిజిస్ట్రేషన్స్ శనివారంప్రారంభించారు. రిజి స్ట్రేషన్ అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా మొదటి రిజిస్ట్రేషన్ భూదస్తావేజులు, మ్యారేజ్ సర్టిఫికేట్‌లు రిజిస్ట్రేషన్‌దారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వాసులకు అందుబాటులో రిజిస్ట్రేషన్ సేవలు అందనున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది,రిజిస్ట్రేషన్ దారులు పాల్గొన్నారు.

అరకొర వసతులతో సోషల్ వెల్ఫేర్ హాస్టల్

హాస్టల్‌ను తనిఖీ చేసిన గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య

నవతెలంగాణ-సంగెం



పరకాలకు చెందిన సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను గీసుగొండ మండలంలోని విశ్వనాథపురంలో నిర్వహించడం జరుగుతుంది. శనివారం ఎంపీపీ భీమగాని సౌజన్య తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు గత ఐదురోజుల నుండి తాగడానికి మినరల్ వాటర్ అందించడం లేదని, బోరుబావితో వచ్చే నీటిని వాడుకోవడం జరుగుతుందని, పిల్లలకి వాటర్ లేక స్నానము చేయలేక ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు తమతో సమస్యలను విన్నవించినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. మరుగుదొడ్లు సరిగా లేక ఆరు బయటికి వెళ్తే పంట చేల యజమానులు తిడుతున్నారని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని అన్నారు.హాస్టల్ మొత్తం దుర్వాసనతో నిండిపోయిందని, మురిగిన కూరగాయలు కూడా రూమ్ లోనే పెట్టుకున్నారన్నారు. అల్పాహారం కూడా సరిగా ఇవ్వక అటుకులు మాత్రమే ఇచ్చారన్నారు.

వర్షం వచ్చినప్పుడు కిటికీలో నుండి నీళ్లు వచ్చి మేము పడుకోకుండా కూర్చునే ఉంటున్నాము అని పిల్లలు చెప్పడం జరిగిందన్నారు. గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వము అద్దె భవనాల్లో వసతి గహాలను ఎట్లా నిర్వహిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులకు సదుపాయాలను వెంటనే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్, యువకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భద్రకాళి శాకాంబరి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-మట్టెవాడ



ఓరుగల్లులో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ భద్రకాళి శాకంబరి ఉత్సవాలలో రోజురోజుకు భక్తుల తాకిడి అధికం అవుతుంది. అమ్మవారి దర్శనానికి సామాన్య భక్తజనంతో పాటు వీవీఐపీల దర్శనాలు కూడా అంతే స్థాయిలో అవడం గమనార్హం. శనివారం జరిగిన వేడుకలలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకొన్న ఎమ్మెల్యే నరేందర్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజ అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు అమ్మవారి శేష వస్త్రాలను ఎమ్మెల్యే దంపతులకు బహుకరించి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శేషు భారతి, సూపరింటెండెంట్ విజయ్, టిఆర్ఎస్ నాయకులు మోతిలాల్ , దుబ్బ శీను, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన చందు



నవతెలంగాణ-నడికూడ

రజకుల చిరకాలకోరిక అయిన ప్రభుత్వరంగ సంస్థలలో బట్టలు ఉతికే కాంట్రాక్టును రజక సొసైటీలకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయిస్తూ సీఎం కేసీఆర్ తదనుగుణంగా శుక్రవారం జి.ఓ నంబర్ 102 ని విడుదల చేయగా కృషి చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రజక సంఘాల సమితి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌ని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్రకో-కన్వీనర్, నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు). ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కో కన్వీనర్ కతెరపల్లి దామోదర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్, రజక సంఘం జిల్లా నాయకులు తంగేళ్లపల్లి అరుణ రమేష్, మిన్నపురం సంతోష్, రాచర్ల కిరణ్, జమ్మికుంట సంపత్, సంగెం శ్రీను, రావుల సుదర్శన్, రాజు, కనకయ్య, భిక్షపతి, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ వైద్య దంపతులకు ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

గత 35 ఏళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జయశ్రీ-డాక్టర్ కంకల మల్లేశం దంపతులను శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా దేశాయిపేటలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశాయిపేటతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో జయశ్రీ మల్లేశం దంప తులు వైద్య సేవలు అందించడం పాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు జక్కుల విజయ్‌కుమార్, చిన్నబాబు, జన్ను ప్రసన్న, డాక్టర్ పాలడుగుల సురేందర్ లతో పాటు యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పర్వతగిరి



తన మరదలు తిట్టిందని ఓవ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ లో శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డి. దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం వడ్లకొండ ఏకాంతం(50)కు ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నాడు. పెద్దకూతురు అశ్వినికి వివాహం కాగా ఆమె హైదరాబాద్‌లో ఉంటుంది. కుమారుడు హైదరాబాద్‌లో జాబ్ చేస్తున్నాడు. ఏకాంతం భార్య యాకలక్ష్మి వారం రోజుల క్రితం పెద్ద కూతురు ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో శనివారం ఏకాంతం మరుదలు వడ్లకొండ కవిత తనను నీచంగా తిట్టిందని కూతురు అశ్వినికి ఫోన్ చేసి నేను చనిపోతున్నానని చెప్పి 10 నిమిషాల తర్వాత రేకుల షెడ్డులో ఉరివేసుకున్నాడు. భార్య యాకలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డాక్టర్ కూరపాటి రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ



భారత్ బజావో సంఘం తరపున భారత్ బచావో నాయకులు శనివారం అంతర్జాతీయ డాక్టర్ డే సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్‌ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ పేదలపెన్నిధి అయిన డాక్టర్ కూరపాటి రమేష్‌కు ప్రజలు సమాజం ఎప్పుడూ అండదండంగా ప్రోత్సాకరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రో.వెంగల్ రెడ్డి మాట్లాడుతు ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించి తన ఉదారతన చాటుకున్నారని కొనియాడారు. ఉప్పలయ్య ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతు డాక్టర్ రమేష్ మానవత్వం ఉన్న వైద్యుడు అని ఇంకా అతని సేవలు పేద ప్రజలకు అవసరం అని అతని సేవలు ఇలాగే కోనసాగలని కొరారు ఇలాగే ఈ సమాజంలో ఇలాంటి డాక్టర్లలు ముందుకు వచ్చి తమవంతు ఉచిత వైద్య సేవలు పేదలకు అందించాలని ఆశించారు. రాజమహ్మద్ మాట్లాడుతూ దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని డాక్టరు అందరికీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని దోమ్మటి ప్రవీణ్‌కుమార్, వరంగల్ జిల్లా భారత బజావో చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వంహించగా హనుమకొండ జిల్లా భరత బజావో చైర్మన్ రామబ్రహ్మ దొమ్మటి మన్విత, జన్ను భాస్కర్ ,బోజుకుంట్ల శ్రీనివాస్ ,జన్ను ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-ఎక్సైజ్‌ కాలనీ

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అనితారెడ్డి అధ్యక్షతన హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల భద్రుడు ఆశ్రయంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యము స్వచ్ఛందంగా పిల్లలకు ప్రజలకు ఉచితంగా వైద్యసేవలందిస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లక్షపతిచ డాక్టర్ ప్రజ్ఞను వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ అనితారెడ్డి, సంస్థ నిర్వాహకులు సుచరిత పిల్లలు కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ అమ్మజన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ నిస్తాడు అందుకే వైద్యుడు దేవుడితో సమానంగా భావిస్తారని కరోనా విజృంభన తర్వాత వైద్యుడి విలువేంటో, గొప్పతనం ఏంటో ప్రపంచానికి మరింత అర్థమైందని అన్నారు. కుటుంబానికి దూరంగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా బాధితులకు సేవలు చేస్తూ తమ వృత్తి ఎంత గొప్పదో చాటి చెప్పారు, వైద్యం అంటే ఓ వత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రతి వైద్యులు భగవంతుడితో సమానమన్నారు, దివ్యాంగులైన పిల్లలకు తమ సేవలు అందిస్తున్న డాక్టర్స్ అందరికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ లక్షపతి, డాక్టర్ కంటెం లక్ష్మీ నారాయణ, డాక్టర్ ప్ర, సుచరిత, రాజేందర్ రెడ్డి, రిషిక, వసుధ తదితరులు పాల్గొన్నారు



రైస్ మిల్ కార్మికుల వేతనాలు పెంచాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైస్ మిల్లులో పనిచేస్తున్న ఆపరేటర్స్, గుమస్తాలు, హమాలీలు, లేబర్ తదితర కార్మికుల వేతనాలు పెంచాలని (యువైఎఫ్ఐ) భారత యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచట్టానికి విరుద్ధంగా 12 గంటల పనివిధానం రైస్ మిల్లులో అమలు చేస్తున్నారని, పండుగ సెలవులు, ఆదివారాలు ఇవ్వడంలేదని, ఈఎస్ఐ సౌకర్యంఅమలు చేయడం లేదని, పిఎఫ్ కూడా నామమాత్రంగా కడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచవలసిన కనీస వేతనాలను 2007 నుంచి ఇప్పటివరకు 15 ఏళ్లుగా పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని, దీని మూలంగా యజమానులతో చర్చించి వేతనాలు పెంచుకునే శక్తి తగ్గిపోతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో కార్మికుల కుటుంబాల జీవితం దుర్భరంగా మారిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న రైస్ మిల్లు కార్మికుల కనీస వేతనాల జీవోలను సవరించి,నెలకు కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం నూతన మండలం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్



మండలం ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కాలేశ్వరంమండలం కావడానికి అన్నిఅర్హతలు ఉన్నయని నూతన మండలం ఏర్పాటు ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం నుండి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కలలవారధి కాబట్టి కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం అభివృద్ధి చెందుతుంది అలాగే కాళేశ్వరం నూతన పోలీస్‌స్టేషన్,హాస్పిటల్ మీసేవ అన్నిఉన్నాయి కాబట్టి ఈ కాళేశ్వరం పరిధిలో ఉన్న ఎనిమిది గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకు నూతన మండల ఏర్పాటు చేయాలి. ఏదైనా పోరాటాల ద్వారానే మన హక్కులు సాదించుకుంటాము కాబట్టే నూతన మండలము కూడా ఉద్యమము ద్వారానే సాదించుకుంటామని తెలిపారు. నూతన మండల ఏర్పాటుకై రిలే నిరాహారదీక్ష లు ఈరోజు నుండి ప్రారంభించడం జరిగింది ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఈ రిలే నిరాహారదీక్షలు కొనసాగించడం జరుతుందని మండల పోరాట సమితి అఖిలపక్షం నాయకులు లేతకారి రాజబాబు, బందెల సత్యమ్మ, శ్రీనివాసరెడ్డి, ఒడ్డి చంద్రయ్య, వెంకటేష్, సారయ్య, సడవలి, గ్రామపంచాయతీల నాయకులు పాల్గొన్నారు

గ్రూపు 4 పరీక్ష కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

బస్‌స్టేషన్ దగ్గర ఎంపీపీ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పరీక్ష రాసే అభ్యర్థులకు ఎంపీపీ బి.రాణీ బాయి రామారావు, ఎంపిడిఓ రవీంద్రనాథ్, ఏపీఓ రమేష్, కార్యదర్శులు సమ్మయ్య, మంజూర్, రాజ్ కుమార్‌లు సూచనలు చేశారు.

ఫింగర్ ప్రింట్ ఎస్ఐకి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్‌శాఖలో ఫింగర్ ప్రింట్‌ఎస్సైగా పనిచేస్తున్న అరెల్లి రాజకుమార్‌కు ఇన్‌స్పెక్టర్‌గా (సిఐగా)పదోన్నతి లభించించగా శనివారంజిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి జె.సురేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడు తూ ప్రమోషన్ అనేది ప్రతి ఒక్క ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని నేరాల ఛేదనలో సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.

రాహుల్ జన గర్జన సభ విజయవంతం చేయాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాహుల్ జన గర్జన సభను విజయవంతం చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు కాంగ్రెస్ శ్రేణులకు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. జులై 2న సిఎల్పీ నాయకుడు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు మరియు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన జన గర్జన సభకు మన ప్రియతమ నాయకుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారు రావడం జరుగుతుంది, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు,మేదావులు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశం చేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం రాపెల్లికోట గ్రామ వాస్తవ్యులు కొయ్యల ముత్తయ్య ఇటీవలే మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్ల నారాయణరెడ్డి శనివారం హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా మహదేవపూర్ మండల కేంద్రంలో చెందినకడల్ల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో నాగరాజు ఇటీవలరోడ్డు ప్రమాదంలో చనిపోగాఅతని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్ కాటవేణి రాజక్క-సమ్మయ్య, కొయ్యల రాజయ్య,సంపత్,డోలి అర్జయ్య, దుర్గయ్య, అనుమాల రమేష్, క్రాంతి, రాము, లక్ష్మినారాయణ, సందీప్, రతీష్, అరవింద్, శ్రీశైలం, కపాకర్, సాగర్, వంశీ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

శంకరంపల్లి డీలర్‌పై చర్యలు తీసుకోవాలని ఆందోళన

గత మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదు

రేషన్ డీలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం శంకరం పల్లి గ్రామంలో ప్రజలకు రేషన్ డీలర్ బియ్యం గత మూడు నెలలుగాపంపిణీ చేయడం లేదని గ్రామస్తులు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణీపై డీలర్‌ని అడిగితే కనీసం స్పందించడం లేదని తెలిపారు.సిగ్నల్ రావడం లేదు తర్వాత బియ్యం ఇస్తానంటూ డీలర్ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. బియ్యం పంపిణీ విషయంపై పలుమార్లు మండల అధికారులకు దష్టికి తీసుకెళ్లిన అధికారులు కూడా స్పందించడం లేదని పేర్కొన్నారు. సకాలంలో బియ్యం అందక ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు దృష్టి సారించి మాకు న్యాయం చేయాలని శంకరంపల్లి గ్రామస్తులు కోరారు. రేషన్ డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

నిరుపేదలకు వాసవి క్లబ్ చేయూత

నవతెలంగాణ-రేగొండ

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారంమండల కేంద్రంలోని విక్టరీ హైస్కూల్లో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తణుకు రాజయ్య అధ్యక్ష తన నిరుపేదలకు బియ్యం, వంటసామగ్రి పంపిణీ కార్యక్రమం జరగగా ముఖ్య అతిథిగా సంతోష్‌కుమార్ హాజరై నిరుపేదలకు బట్టలు చీరలు పంపిణీ చేశారు. అనంతరం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన వెనిశెట్టి రాధాకు 25 కేజీల బియ్యంతో పాటు పప్పు దినుసులు వంట సామాగ్రిని అందజేశారు. అదే గ్రామానికి చెందిన రైతు పైడిపల్లి బొందయ్యకు పురుగుల మందుల చార్జింగ్ పంపు సెట్ వితరణ చేశారు. అనంతరం డాక్టర్ డే సందర్భంగామండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను సన్మానించారు. అలాగే రోగులకు ఉపయోగపడేందుకు హాస్పటల్ ఆవరణలో ఒక బెంచ్‌ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు సదాశివ శంకర్, లక్ష్మణ్ కుమార్, శంకర్, రాజు, సంపత్‌కుమార్, సత్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొఖం చాటేసిన వరుణుడు

వేసవిని తలపించే ఎండలు - మొలకెత్తని విత్తనాలు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత 20 రోజుల క్రితం మగశిర రెండో పాదములోప్రారంభమైన తొలకరి లో అప్పుడప్పుడు చిరుజల్లులు పడడంతో రైతులు పత్తి విత్తనాలను నాటారు. అక్కడక్కడ కండ వర్షాలు పడడంతో కొన్ని చోట్ల మొలికెళ్లను చాలా చోట్ల విత్తనాలు భూమిలోనే ఉండిపోయినయ్. గత నాలుగు రోజులుగా వర్షాలు పడకపోగా ఎండలు తీవ్రము కావడంతో భూమిపైకి వచ్చిన మొక్కలు కూడా వాడిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దుక్కిలో వేసిన విత్తనాలు మొలవకపోవడం వల్ల మళ్ళీ అచ్చు తోలి కొత్తగా మల్ల విత్తనాలు నాటవలసిన అవసరం ఏర్పడుతుందని చాలా చోట్ల రైతులు నిరాశతో ఉన్నారు. తొలకరిజల్లు సకాలంలోనే వచ్చిందన్న ఆనందం రైతులకు నిరాశ జనకంగా మారిందని వాపోతున్నారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో గ్రూప్ ఫోర్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన సందర్భంగా శనివారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎసిపి కొత్త దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వాణి హైస్కూల్, బిషప్ తుంబబాల, ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పరీక్షలు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ నెరవేత్త నాగబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్‌గా శ్రీరాం శ్రీనివాస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్ ఆఫ్ ది డిస్ట్రిక్ట్‌గా శ్రీరాం శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కన్న పరశురాములు అధ్యక్షతన శనివారం జరిగిన అవార్డు ఫంక్షన్‌లో శ్రీరాం శ్రీనివాస్‌కు లియనిస్టిక్ ఇయర్ 2022-23లో ఐసిఐఎఫ్ కోఆర్డినేటర్‌గా సేవలందించినందుకు ఈ అవార్డును ప్రధానం చేశారు. అలాగే రైసింగ్ స్టార్‌గా లయన్ కుర్రెముల యాదగిరి అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 320 మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి పాల్గొని శ్రీరామ్ సేవలను కొనియాడారు.

ఆర్థిక సహాయం అందించిన కిరణ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న మరో మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 60 వేల ఆర్థిక సహాయాన్ని నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ శనివారం అందించారు. జనగామ మండలం సిద్దెంకి గ్రామానికి చెందిన పుప్పాల బీరయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించారు. స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ గౌడ్ భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండ లక్ష్మీ వెంకట్, గ్రామ అధ్యక్షుడు సుధాకర్, రైతుబంధు కోఆర్డినేటర్ పుప్పాల మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదరాంచర్ల గ్రామానికి చెందిన వంగ రమాదేవి అనే మహిళ అనారోగ్యానికి గురి కావడంతో వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును బాధిత మహిళ భర్త వంగ తిరుపతి కి అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేముల లక్ష్మణ్ గౌడ్, నాగేందర్ రెడ్డి, బాబు, నాని, భాస్కర్, నాగరాజు, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు, ఆరోపణలు మానుకోవాలి



నవతెలంగాణ-తరిగొప్పుల

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యా దగిరి రెడ్డిపై అసత్య ప్రచారా లు,ఆరోపణలు మానుకోవాల ని సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు బీరెడ్డి, జార్జిరెడ్డి శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. నూతనంగా మండలం ఏర్పడినప్పుడు విభజనలో భాగంగా స్టేషన్‌ఘనపూర్‌లో డివిజన్‌లో మండలన్ని చేర్చారు. దీని వల్ల మండల ప్రజలు త్రివ ఇబ్బందులు ఎదుర్కోవడం వల్ల ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మండలాన్ని జనగామ డివిజన్లో విలీనం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించారు. మండలాన్ని జనగామ డివిజన్లో చేర్చినందుకు గాను మండల కేంద్రానికి చెందిన సర్పంచులు, బారాస నాయకులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు అర్జుల సంపత్ రెడ్డి, జొన్న గొని సుదర్శన్ గౌడ్, పోచయ్య గౌడ్, బారాస కోఆర్డినేటర్ కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోవాలి


సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

వామపక్ష కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ గొడవలు సృష్టిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న మండిపడ్డారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో సిఐటియు హమాలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి మైబు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడు తూ 40 సంవత్సరాలుగా జనగాం షాప్ అండ్ గ్రీన్‌మార్కెట్ హమాలి యూనియన్ (సిఐటియు) బృందంతో ఉందన్నారు.దీనివ్యవస్థాపక అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య స్థాపించిన ఈ యూనియన్‌లో రాజిరెడ్డి చేరి స్వార్థ ప్రయోజనాల కోసం హమాలీ కార్మికులకు మాయమాటలు చెప్పి తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. సిపిఎం నుండి వెళ్ళిపోయి రాజకీయ పార్టీలు మారినంత మాత్రాన జండా గద్దెలు ఎలా మారతాయి అని ప్రశ్నించారు. అమరుడు ఆకుల పెంటయ్య స్మారక స్థూపం వద్ద నూతనంగా నిర్మించిన సిబిటియు జెండా గద్దెపై ఉన్న సిబిటియు జెండాను తొలగించండం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే మార్కెట్ అమాలి కార్మికులు సగం మంది సీబిటీలో చేరగా జీర్ణించుకోలేక పో తున్నారని, ఇప్పటికైనా రాజారెడ్డి నీతిమాలిన రాజకీయాల మానుకోవాలని హితవు పలికారు. లేదంటే ప్రజాక్షేత్రంలో చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబిటియు నాయకులు అంబటి సోమయ్య, షేర్ సోమయ్య,షేర్ సమ్మయ్య, ఎండి అబ్బాస్, గుంశ, ఆంజనేయులు, ఈరెంటి నాగన్న చిక్కుడు పరమేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి గూగులోతుసూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలతో పాటు కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ గ్రా మాల్లో తండాల నుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్న భోజనం దొరకక ఆకలితో ఉంటున్నారని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ప్రభు త్వ పాఠశాలలు ప్రారంభమై నెల గడుస్తున్న పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు అం దలేదన్నారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజులు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కా ర్యదర్శి బాణోతు సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కడారీ ప్రవీణ్, పట్టణ నాయ కులు ఉమేష్, చందు, శ్రీకాంత్, నితిన్, చంటి పాల్గొన్నారు.

కేసముద్రం లైన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

2022-23 లయన్ స్టిక్ ఇయర్స్‌గాను కేసముద్రం లయన్స్ క్లబ్బునకు బెస్ట్ పర్మినెంట్ ప్రాజెక్ట్ వర్క్ అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డు క్లబ్బు పర్మనెంట్ బిల్డింగు నిర్మించినందుకు, ఫ్రీజర్ వైకుంఠ రథం నడుపుతున్నందున మరొకటి బెస్ట్ డిస్టిక్ జాయింట్ ట్రెజరర్ చిర్రా ఏకాంతంకి, బెస్ట్ జోన్ అడ్వైజర్‌గా డాక్టర్ చంద్రశేఖర్‌కి, కమిట్మెంట్ జోనల్ చైర్మన్ యర్రం శ్రీరాములుకి, క్లబ్బును ముందుండి నడిపిన ఉత్తమ సెక్రెటరీగా లక్కాకుల సత్యనారాయణకి బెస్ట్ సెక్రెటరీ అవార్డు మొత్తంగా 5 అవార్డులు రావడం జరిగింది. ఈ అవార్డులన్నీ శుక్రవారం రాత్రి జనగామలో నందన గార్డెన్స్‌లో జరిగిన ప్రశంస కార్యక్రమంలో జిల్లా గవర్నర్ గారైన కన్నా పరశురాములు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వీలుగా ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 59 రకాల పరీక్షలను జిల్లా ఆసుపత్రిలలో చేస్తున్నది. నేటి నుండి 134 వైద్య పరీక్షలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలోని టి.డయాగ్నోస్టిక్స్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన పాథాలజీ పరీక్షలకు సంబంధించిన పాథాలజీ మిషన్‌ను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ రవీంద్రరావు జడ్పీ చైర్మన్ బిందు కలెక్టర్ శశాంక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని డాక్టర్ల అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని టి. డయాగ్నస్టిక్స్ సెంటర్లలో పాథాలజీ, రేడియాలజీ ల్యాబ్లలో గతంలో ఉన్న 59 రకాల పరీక్షలకు అదనంగా 75 రకాల పరీక్షలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి మొత్తంగా 134 రకాల పరీక్షలను నేడు ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పేషేంట్లుకు డాక్టర్ చూసిన తర్వాత వ్రాసే వైద్య పరీక్షల టెస్టుల యొక్క రిపోర్టులను 24 గంటల వ్యవధిలోనే తెలియజేయడం జరుగుతుందన్నారు. తద్వారా డాక్టర్లు మెరుగైన వైద్యం చేయుటకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి.హరీష్ రాజ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్ రాములు, కౌన్సిలర్ మారినేని వెంకన్న డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణయ్య హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు డిమాండ్



నవతెలంగాణ-జనగామ

విశ్రాంత ప్రభుత్వ అధికారి ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకృష్ణయ్య దారుణ హత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జనగామ కామాక్షి ఫంక్షన్ హాల్‌లో కేవీపీఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షత వహించగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ రామకృష్ణయ్య దారుణ హత్యను కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బచ్చన్నపేట మండలంలో అధికారులు, పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టిఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రిటైర్డ్ ఎంపీడీఓ రామకృష్ణయ్యను తమ భూ కబ్జాలకు అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని పథకం ప్రకారం హతమార్చినారని చెప్పారు. ఈహత్య ఉదంతం పైహైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి పాత్ర దారులు సూత్రధారులను కఠినంగా శిక్షించాలన్నారు. జడ్పి వైస్ చైర్మన్ భర్త గిరబోయిన అంజయ్యను, కృష్ణయ్య కుటుంబం ఆరోపిస్తున్నట్లు ఇతర అధికార పార్టీ నాయకుపై హత్య, కుట్ర నేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. గోపాల్ నగర్‌లోని సర్వే నెంబర్ 174లో ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని పేదలతో కలిసి రామకృష్ణయ్య గత ఐదారు సంవత్సరాలుగా అనేక పద్ధతుల్లో పోరాటం నిర్వహిస్తున్నారని చెప్పారు. సంవత్సర కాలం నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి సమస్యను పట్టించుకోకుండా కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారుల అలసత్వం, పోలీసుల ప్రమేయంతో అధికార పార్టీకి కొమ్ము కాయడం వల్లనే ఈ హత్యకు దారి తీసిందన్నారు. ఈ ఘటనపై జనగామ ఎమ్మెల్యే హంతకులను కొమ్ముకాస్తున్నాడని ఎమ్మెల్యే ఎందుకు రామకృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శించారు. హంతకులకు సహకరిస్తున్న వారందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పేదలకు భూమి దక్కేవరకు దోషులకు కఠినంగా శిక్ష పడేంత వరకు ఆయన కుటుంబానికి అండగా నిలబడాలని ఆయన కోరారు.రౌండ్ టేబుల్ సమావేశం ఆయా పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులు పలు తీర్మానాలు చేశారు. విశ్రాంత ఎంపీడీవో దారుణ హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి హంతకులను కఠినంగా శిక్షించాలి అన్నారు.జిల్లాలో తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి రామకృష్ణయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 25 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలి అను డిమాండ్ చేశారు. అలాగే గోపాల్ నగర్‌లోని 174 సర్వే నెంబర్‌లోగల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. హత్యకు సహకరించిన పోలీసులందరినీ పై చర్యలు తీసుకోవాలి, జనగామ జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కమిషన్ వేసి ఆ భూములను కాపాడి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి అని కోరారు. రామకృష్ణయ్య కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపిఎస్ జిల్లా ఉపా ధ్యక్షురాలు పల్లెర్ల లలిత,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు నర్ర నవీన్, సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా నాయకులు సుంచు విజేందర్, జోగు ప్రకాష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, జిల్లా నాయకులు పి ఉపేందర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, టిపిఎస్కే జిల్లా కన్వీనర్ సాంబరాజు యాదగిరి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్య క్షులు అజ్మీర సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సందీప్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం.వినోద్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, బాణాల వెంకన్న, పట్టణ కన్వీనర్ బొట్ల శ్రావణ్, జిల్లా కమిటీ సభ్యురాలు గోగుల లక్ష్మీ, గడ్డం చంద్రకళ, చిర్ర రజిత, వరలక్ష్మి, శ్రీనివాస్, రవి, కుమార్, భాస్కర్, సంపత్ ఉన్నారు.

అవార్డులు గతానికి చిహ్నాలు భవిష్యత్‌కు ప్రోత్సాహకాలు : విద్యాసాగర్ రెడ్డి




నవతెలంగాణ-జనగామ

అవార్డులు, పురస్కారాలు ప్రతిభావంతుల పని తీరుకు చిహ్నాలు అలాగే భవిష్యత్‌లో మరింత బాగా పని చేయుటకు ప్రోత్సాహకాలు అని లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ ఎం.విద్యాసాగర్ రెడ్డి అన్నారు. 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అధ్యక్షతన శుక్రవారం రాత్రి నందన్ గార్డెన్స్ ఆవరణలో జరిగిన వార్షిక అవార్డ్స్ నైట్ ప్రశంస వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2022-23 లయనిస్టిక్ సంవత్సరంలో కన్నా పరశురాములు నేతృత్వంలో అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న 320ఎఫ్ జిల్లా అనూహ్యమైన రీతిలో ప్రగతిని సాధించడం అభినందనీయం అన్నారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన సాఫల్య పురస్కారం స్వీకరించిన పూర్వ జిల్లా గవర్నర్ విద్యాధికుడు లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహ రావు ప్రతిభా పాటవాలు గుర్తు చేస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మల్టిపుల్ కౌన్సిల్ నూతన చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు మాట్లాడుతూ వృత్తి రీత్యా జర్నలిస్ట్ గా రాణించిన కన్న పరశురాములు ప్రవృత్తిగా లయన్స్ అంతర్జాతీయ సేవా సామ్రాజ్యంలో చార్టర్ అధ్యక్షుడుమొదలుకొని అంచలంచెలుగా పురోగమిస్తూ జిల్లా గవర్నర్ ఎన్నికయి, ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేసి మల్టిపుల్ నాయకత్వం ప్రశంసలను అందుకున్న నాయకుడు కన్న పరశురాములు అని కొనియాడారు. గవర్నర్‌తో సహకరించి జిల్లా పూరోభివృద్ధిలో భాగస్వాములైన లయన్ నాయకులను ఆయన అభినందించారు.

5 కొత్త క్లబ్‌లకు చార్టర్ ప్రధానం

ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బ్రియాన్ ఇ షిహాన్ పిలుపు మేరకు జూన్ నెలలో ప్రారంభించిన నూతన క్లబ్‌లు కొడకండ్ల టౌన్, జనగామ సెంట్రల్, హన్మకొండ యోధ, తొర్రూరు డైమాండ్స్, హన్మకొండ గోల్డ్ క్లబ్‌ల చార్టర్ సభ్యులకు ఈ సభలో వారి వారి చార్టర్ లు ప్రదానం చేసారు. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ ఎన్. వెంకటేశ్వర రావు, వైస్ జిల్లా గవర్నర్ డా. చంద్రశేఖర ఆర్యా, పూర్వ జిల్లా గవర్నర్ లు ముచ్చ రాజి రెడ్డి, డా.డి. లవకుమార్ రెడ్డి, డా. కే.సుధాకర్ రెడ్డి, పోకల చందర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, తమ్మెర లక్ష్మీ నరసింహా రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సెక్రెటేరియట్ టీమ్ నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, కుర్రెముల యాదగిరి, చంద్రగిరి ప్రసాద్, క్రిష్ణ జీవన్ బజాజ్‌లతో పాటు జిల్లా పురుషోత్తం, కే. రాంగోపాల్ రెడ్డి ఇతర నాయకులు, అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, ఇతర విభాగాల నాయకులు, ఉత్తమ క్లబ్ బ్యానర్ అవార్డులు సాధించిన హన్మకొండ, తొర్రూరు, జనగామ ఆబాద్, ఝాన్సీరాణి, మొండ్రాయి తిరుమలగిరి క్లబ్‌ల సభ్యులతో పాటు జిల్లాలోని క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్న టమాటా ధర



నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో శనివారం మార్కెట్లో కూరగాయలు బగ్గుమంటున్న టమాట ధర కేజీ 120 రూపాయలకు చేరింది. టమాటా ఒక్కటే కాదండోయ్.. పచ్చిమిర్చి.. అల్లం, ఇతర కూరగాయలు కూడా ఎప్పుడో ఎవరెస్ట్ ఎక్కేశాయి.. ఎక్కినవి గమ్మున ఉండకుండా.. టమాటాను కూడా వెక్కిరిస్తున్నాయ ట..అందుకే టమాటా కూడా నాదీ మీ బాటే అంటూ.. ఎగబాకుతూనే ఉంది.. ప్రభుత్వం పుణ్యమా అని సబ్సిడీతో దొరుకు తోంది. లేదంటే ఇంకేమైనా ఉందా. మార్కెట్లో కూరగాయల ధరలు కిలోమిర్చి 180, కిలో కాకరకాయ వంద రూపాయలు. అల్లంకిలో 270, క్యాబేజీ కిలో 80, పప్పు దినుసులు ధరలు పెరిగాయి కిలో కందిపప్పు 160, దీంతో పాటు నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితుల్లో పేద ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి కూరగాయల నిత్యావసర వస్తువులు పెరిగిన వాటిని తగ్గించి ప్రజలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగం రద్దు

ఫాసిస్టు శక్తులను ఓడించాలి - లౌకిక, వామపక్ష శక్తులు ఏకం కావాలి
ఉపా చట్టాన్ని రద్దు చేయాలి - సీపీఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యులు ఎన్. మూర్తి



నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ గెలిస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని సీపీఐ (యంయల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల గీత కార్మిక భవనంలో రొయ్యల రాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో మూర్తి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని,మోడీ, షా నాయకత్వంలో ఫాసిస్టు ప్రభుత్వం క్రూరమైన చట్టాలను అమలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజల్లో మత విభజన తీసుకువచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మణిపూర్ మారణ కాండకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక, హక్కుల పోరాటాలను అణిచివేస్తూ ప్రశ్నించే గొంతుకలను భౌతికంగా నిర్మూలిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై ఉపా చట్టాన్ని ప్రయోగిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా వందలాదిమందిపై ఉపా చట్టాన్ని బనాయించి, ఆ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలను భయభ్రాంతులకు గురిచేసి మానసికంగా వేధించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అక్రమ ఉపా కేసులను ఎత్తివేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ గెలవడం కోసం అడ్డదారులు తొక్కుతోందని, ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తూ ఈడీ దాడులు చేయిస్తూ లొంగదీసుకుంటున్నారని, అందులో భాగంగానే లిక్కర్ దందా కేసులో తెలంగాణ రాష్ట్ర పాలకులు కేంద్ర బీజేపీ ప్రభుత్వంతో లోపాయికర ఒప్పందం చేసుకున్నారని, బీజేపీ-బీఆర్ఎస్ అనుబంధాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన వెల్లడించారు. కేంద్రంలో బీజేపీని ఓడించడానికి, రాష్ట్రంలో బీజేపీ దాని మిత్రులను ఓడించడానికి తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. లౌకిక, వామపక్ష శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణలో లిబరేషన్ పోటీ...

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చిన సీపీఐ (యంయల్) లిబరేషన్ పోటీ చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి, వర్ధన్నపేట సీట్లలో పోటీ చేసిందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు డజన్ సీట్ల వరకు పోటీ చేసే విధంగా పార్టీ పరిశీలిస్తుందని తెలిపారు.

రాష్ట్ర కమిటీలోకి ఐదుగురు...

తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు నూతనంగా పార్టీ రాష్ట్ర కమిటీలోకి ఐదుగురు సభ్యులను కోఆప్ట్ చేసుకున్నారు.హనుమకొండ జిల్లా నుంచి రొయ్యల రాజు, గోల్కొండ కుమార్, శ్రీనివాస్, దామెర సుదర్శన్, ఖమ్మం జిల్లా నుండి నునావత్ వీరు నాయక్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి మల్లేష్, అనంతోజు రజిత,పార్టీనాయకులు జీడి సోమయ్య, ప్రభాకర్, ప్రమీల, వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం



నవతెలంగాణ-మంగపేట


అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా చైర్మన్ తోట రమేష్ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో సహకార జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులనుద్దేశించి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సహకార సంఘాల ద్వారా విత్తనాలు, ఎరువులు, టార్పాలిన్లు, సన్న చిన్నకారు రైతులకు పంట రుణాలు, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీ రుణాలు అందిస్తున్నదన్నారు. సంఘం బలోపేతానికి మండలంలోని అర్హులైన రైతులు విరివిగా సభ్యత్వాలు పొంది అభివృద్ధిలో బాగస్వాములు కాలవాలన్నారు. కార్యక్రమంలో సీఈవో షహీమీరు జగన్నాథ రావు, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సభ్యులు సిద్దంశెట్టి లక్ష్మణరావు, నర్రా శ్రీధర్, సింగరబోయిన నర్సయ్య, దేగల ఆదినారాయణ, కొమరం బాబూరావు, సిబ్బంది రమేష్, తేజశ్రీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కేసముద్రంవిలెజ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ తలపెట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రదాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాల అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి బూతు స్థాయిలో ప్రతి గడపగడపకు కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు చెందిన చిన్న దొరై మండల విస్తారక్‌గా విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కొమ్మాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకట్ రెడ్డి, బోగోజు నాగేశ్వర చారి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న, మండల కోశాధికారి లంకలపల్లి శ్రీనివాస్, బోడ వెంకన్న, యువమోర్చ మండల అధ్యక్షుడు ఎలాబోయిన కరుణాకర్, ఓబీసీ మోర్చా ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రమేష్, వేల్పుల ఐలయ్య, నాగేశ్వరరావు, నునావత్ వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్య కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కల్వల గ్రామ పంచాయతీలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశానికి జీవవైవిధ్య జిల్లా అధికారి అనమనేని లక్ష్మీ హాజరై మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు, జంతువులు, పక్షులు, చేపలు, పంటలు ఔషధ మొక్కలు వీటి అన్నింటికీ ప్రజాజీవవైవిధ్య రిజిస్టర్ చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి జీవవైవిధ్య కమిటీ సభ్యులు గంట దామోదర్ రెడ్డి, ఆకుల సుధాకర్, పెరుమండ్ల ఎల్ల గౌడ్, మూర గుండ్ల అలివేలు, కేయూ ఎమ్మెస్సీ బోటనీ విద్యార్థిని చిరగోని అనుష పాల్గొన్నారు.

గట్టు మల్లేష్‌ను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి

నియోజక వర్గ కిసాన్ కో-ఆర్డినేటర్ శ్రీ జంగిటి నరేష్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో ఇటీవల జరిగిన రిటైర్డ్ ఎంపీడీవో, ఆర్టిఐ కార్యకర్త నల్ల రామకృష్ణయ్య హత్యలో పాల్గొన్న హంతకుడు, హత్యకు సూత్రదారులైన పొచ్చన్నపేట గ్రామ సర్పంచ్ భర్త గట్టు మల్లేష్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిన క్రమంలో పోచన్నపేట గ్రామ సర్పంచ్ గట్టు మంజుల భర్త అయిన మల్లేష్‌ను కాంగ్రెస్ పార్టీ తరుపున కఠిన చర్యలు తీసుకోని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జనగామ నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ శ్రీ జంగిటి నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, చట్టాలను అనుసరించి అవినీతి అవినీతి అక్రమార్కులపై సత్యాగ్రహ పోరాటం ద్వారా ఆర్‌టిఐ చట్టం ద్వారా అవినీతి అక్రమాలను వెలికితీసి సమాజంలో దోషులుగా చూపిస్తుంటే తట్టుకోలేని వ్యక్తులు ఇటువంటి హత్యలను చేయించడం దుర్మార్గమని ఆవేదన చెందారు. నల్ల రామకష్ణయ్య దేశానికి సేవ చేసిన రిటైర్డ్ ఎంపీడీవో అని తన శేష జీవితంలో అవినీతి అక్రమాలను వెలికి తీయడానికి రాజ్యాంగం కల్పించిన బ్రహ్మాస్త్రమైన ఆర్టిఐ చట్టం ద్వారా పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆర్టిఐ కార్యకర్తను చంపడం ద్వారా ప్రజా స్వామ్యాన్ని చంపినట్లే అని స్పష్టం చేశారు. నరేష్ మాట్లాడుతూ. రామకష్ణయ్య ద్వారా ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినా గట్టు మల్లేష్ ఈ హత్యలో భాగస్వామి కావడం సిగ్గు చేటు అని వాక్యనించడం జరిగింది. ఈ హత్యకు సూత్రధారులు అయిన గట్టు మల్లేష్‌ను చట్టాల ప్రకారం శిక్షించాలని రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్కు విజ్ఞప్తి వేశారు. అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి చట్టాలకు భయపడి నిజాయితీని నిరూపించుకోలేక హత్యలకు పాల్పడడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఏదేమైనా దోషులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, నరేష్, జలందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

నిరు పేద కుమ్మరి సామాజికవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ చేశారు. జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ కుమ్మరి సామాజికవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దాసారం చంద్రం అనారోగ్యంతో మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్, భాదిత గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ దీనస్థితిని చూసి 10,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకే లక్ష్మి కనకయ్య, బచ్చన్నపేట పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, రైతు కోఆర్డినేటర్ ఆముదాలఇంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఆమనగంటి చంద్రమౌళి, మాజీ సర్పంచ్ చీర నర్సయ్య, నాచగోని సిద్దులు, ఆముదాల కిష్టారెడ్డి, ఆముదాల మోహన్ రెడ్డి, కొన్నే రాజు, రవి, మేకల రమేష్,ఉదయ్ కుమార్, అజయ్, నాగరాజు, బాబు పాల్గొన్నారు.

సజావుగా టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-4 పరీక్ష



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో 46 సెంటర్లలో ఉదయం 10 గంటలకు మొదలైన టిఎస్ పిఎస్సి గ్రూప్-4 పరీక్షలు పూర్తి ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శనివారం ఉదయం మొదలైన గ్రూప్-4 పరీక్షల్లో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్నం టీఎంఆర్ఎస్ బాయ్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షల సెంటర్లని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేసి సెంటర్లలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు పేపర్.1 పరీక్షకు 14,205 మంది అభ్యర్థులకు గాను 11,864 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. 2341 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. మొత్తంగా 83.52 శాతంగా నమోదైంది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన పరీక్షకు 2387 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా మొత్తంగా 83.19 శాతంగా నమోదైంది. పరీక్ష జరిగే ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు తీరును, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు త్రాగునీరు తదితర ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహశీల్దార్ ఇమాన్యుల్, సెంటర్ల లైజన్ అధికారులు వాసుదేవ్, శోభన్ బాబు, రాజు, నరేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రజక సమాజానికి శుభవార్త తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రజకుల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ రంగ సంస్థలలో బట్టలు ఉతికే జీవో 102 విడుదల చేసినందునకు శనివారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రజక కుల పెద్దలు బంధుమిత్రులు, రజక రిజర్వేషన్ కార్యవర్గ సభ్యుడు ఎదునూరి వీరన్న, కుల పెద్ద మనుషులు ఎదునూరి అంజయ్య,దేవరకొండ భద్రయ్య, దేవరకొండ శంకరయ్య,ఎదునూరి నరసయ్య, ఎదునూరి నాగరాజు, ఎదునూరి కృష్ణ, ఎదునూరి పద్మ, ఎదునూరి బాలయ్య, ఎదునూరి సోమ నరసయ్య, ఎదునూరి బిక్షపతి, మంతెన కృష్ణయ్య, దేవరకొండ వంశీ, ఎదునూరి గణేష్, బాలు,రాజు రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 02 జూలై 2023
4

ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజల ఆరోగ్యాలను కాపాడేది డాక్టర్లు లేనని టిడిపి అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఘనపురం ఎల్లయ్య అన్నారు. డాక్టర్స్ డే ను పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో గల రాజా రమ్య ఆసుపత్రి అధినేత డాక్టర్ మంద బుచ్చిరెడ్డిని ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారిని సైతం లెక్కచేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా వెంకటలక్ష్మి

నవతెలంగాణ-పాలకుర్తి

కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జిట్టబోయిన వెంకటలక్ష్మిని, పాలకుర్తి మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా పాలకుర్తి గ్రామానికి చెందిన బత్తు మహాలక్ష్మిని నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా కృష్ణస్వామి శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరా కష్ణస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా మా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వెంకటలక్ష్మి, మహాలక్ష్మిలు కృతజ్ఞతలు తెలిపారు.



అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్‌కు వినతి

నవతెలంగాణ-ములుగు



ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్స్ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ములుగు జిల్లా అధ్యక్షులు గొప్ప సమ్మారావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా క్యాంప్ ఆఫీసులో ములుగు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల నుండి డిప్యూటేషన్ ఇవ్వడం వలన ఆ పాఠశాల మూతపడే ప్రమాదం ఉంది. ఏజెన్సీ మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల అవసరం నిమిత్తం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న ములుగు జిల్లా కేంద్రంలోని పాఠశాలలకు డిప్యూటేషన్ ఇచ్చారు. దీనివలన ఏజెన్సీ పాఠశాలల్లోని విద్యార్థులకు నష్టం జరుగుతుంది. ముందుగా ఏ మండలంలోని ఉపాధ్యాయులను ఆ మండలంలో సర్దుబాటు చేసిన తర్వాత మిగిలిన ఉపాధ్యాయులను పక్క మండలంలో సర్దుబాటు చేయాలని, ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం జరపకుండా గత సంవత్సరం జరిపిన సమావేశం ఆధారంగా డిప్యూటేషన్ ఇవ్వడం అనేది సరైనది కాదని, ఇట్టి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా కమిటీ. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, జిల్లా కోశాధికారి పొడెం సమ్మయ్య, జిల్లా కార్యదర్శి ములుకాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మేచరాజుపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం షాగంటి స్వామి

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామాల్లోని ప్రజలు కృషి చేయాలని మేచరాజుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు షాగంటి స్వామి సర్పంచ్ బానోతు నరేష్ అన్నారు. మేచరాజుపల్లి కాంప్లెక్స్ పరిధిలోని మీట్యా తండా గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వారి అవసరాల కోసం వాటర్ ట్యాంక్ ను బానోతు రవి సహకారంతో అందించినందుకు సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీట్యాయా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులలో భాగంగా రావడానికి నీరు అందించేందుకు ఒక వాటర్ ట్యాంక్ కావాలని షిరిడి సాయి ట్రస్ట్ సేవా సంస్థను మాకు వాటర్ ట్యాంక్ అందించాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరేందర్ ఉపాధ్యాయుడు రమేష్ పోరగానే స్పందించి మా పాఠశాలకు అందించడం పట్ల సంతోషంగా ఉందని వెంటనే వారిని అభినందించినట్లు తెలిపారు. విద్యార్థులకు 51 మందికి స్కూల్ బ్యాగులను అందించారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరు తీసుకొని పాఠశాల అభివృద్ధికి మరి విద్యార్థుల ఉన్నంత స్థాయి ఎదిగేందుకు వారికి మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో జూలై 31 వరకు పఠనోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

అన్ని పాఠశాలల్లో జూలై 31 వరకు పఠనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని ఎంపీపీఎస్ అభ్యుదయ కాలనీ, ఎంపీపీఎస్ పసరనాగారం, ఎంపీపీఎస్ పాతూరు, ఎంపీపీఎస్ హరిజన కాలనీ లను సందర్శించి రీడ్ కార్యక్రమం అమలును పరిశీలన చేయటం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు అన్ని పాటశాల లో జూలై 31 వరకు పఠనోత్సవం కార్యక్రమంను నిర్వహించాలని, అకాడమిక్ క్యాలెండర్ ను అనుసరించి తరగతి బోధన చేయాలనీ, ప్రతీ తరగతికి ప్రతీ రోజు ఒక గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలని చెప్పారు. విద్యార్థుల చేత పుస్తకాలు చదివించాలని గ్రంథాలయ పీరియడ్ వారంలో మూడు రోజులు తెలుగు రెండు రోజులు ఆంగ్లం, ఒక రోజు హిందీ నిర్వహించాలని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని, వారంలో మూడు రోజులు కోడి గుడ్డు, మూడు రోజులు రాగి జావ అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ములుగు వెలుగు అప్‌లో సకాలంలో హాజారు నమోదు చేయాలని, విద్యార్థుల వివరాలను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లో పొందుపరచి నవీకరించాలని చెప్పారు. ఈ సందర్శనలో సిఆర్‌పి బిక్షపతి పాల్గొన్నారు.

కార్పొరేషన్ కోసం కొట్లాడుడే : వేంకటేశ్వర్లు పటేల్

నవతెలంగాణ-వెంకటాపురం



మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసేవరకు సంఘం ఆధ్వర్యంలో పాలకులతో కొట్లాడుడే అని మున్నూరుకాపు సంఘం భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ ధనపనేని వెంకటేశ్వర్లు పటేల్ అన్నారు. శనివారం మున్నూరు కాపుసంఘం కార్పొరేషన్‌కు రూ.5000 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టల్ ద్వారా వినతులు పంపారు. అనంతరం ధనపనేని వెంకటేశ్వర్లు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరుకాపులు 40 లక్షల మంది పైగానే ఉన్నారనిగుర్తు చేశారు. 33 జిల్లాల్లో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ భవనం నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని, జనాభా ప్రతిపదికన మహిళలకు అన్ని రంగాల్లో సమచిత స్థానం కల్పించాలని కోరారు.మండల అధ్యక్షులు జక్కుల శ్యామ్ పటేల్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కుల సమ్మయ్య కూసం సాంబశివరావు, రంగయ్య నాయుడు, జొన్నల నాగేశ్వరరావు ,పడాల రమేష్ జల్లి గంపల లక్ష్మీపతి,షేరు రాంబాబు బేతంచెర్ల గోవింద్, బేతంచెర్ల అనీలు, రాపెల్లి సురేష్, నరసింహారావు, గార్లపాటి రవి, బేతంచర్ల వెంకటేశ్వరరావు ధనపనేని నాగరాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మతి స్థిమితం సరిగా లేదని జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కడకంచి కుమార్(34)వయస్సు రోజులా మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్దకు వచ్చి ఎవరు లేని సమయంలో చెట్టు ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడ్డారు. మృతునికి భార్య కవిత, కూతురు శ్రావ్య ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా సహకార దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

రైతులకు సహాయ సహకారాలు అందించడానికి పిఎసిఎస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం సంఘం జెండాను సొసైటీ చైర్మన్ దుర్గా ప్రసాద్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం నుండి రైతులకు సబ్సిడీ పై విత్తనాలను,పురుగుల మందులను అందిస్తుందని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సొసైటీ అన్ని చర్యలు చేప పడుతుందని అన్నారు. డిసిసిబి బ్యాంకు ద్వారా రుణాలు అందించడంలో పిఎసిఎస్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, డైరెక్టర్ లు వెంకటేశ్వర్లు, రామారావు, ఎ.వెంకటేశ్వర్లు, రైతులు జి. వెంకటరెడ్డి, వై. వెంకన్న, ఎస్.సోమయ్య, సంఘ సిఇవో సింగు వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీఓను హత్య చేసిన వారిని శిక్షించాలి

సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ - మోకు కనకారెడ్డి సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి డిమాండ్

నవతెలంగాణ-జనగామ



విశ్రాంత ప్రభుత్వ అధికారి ఆర్టీఐ కార్యకర్త నల్ల రామకృష్ణయ్య దారుణ హత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి కుటుంబం ఇచ్చినటువంటి పేర్లను చార్జి సీట్లో నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని మోకు కనకా రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని కొవ్వొత్తుల ర్యాలీ నెహ్రూ పార్క్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి అధ్యక్షత వహించగా వహించగా మోకు కనకారెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కనుక రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణయ్య దారుణ హత్యను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బచ్చన్నపేట మండలంలో అధికారులు, పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టీఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రిటైర్డ్ ఎంపీడీఓ రామకృష్ణయ్యను తమ భూ కబ్జాలకు అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని పథకం ప్రకారం హతమార్చినారని చెప్పారు. ఈ హత్య ఉదంతం పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి పాత్ర దారులు సూత్రధారులను కఠినంగా శిక్షించాలన్నారు. జడ్పి వైస్ చైర్మన్ భర్త గిరబోయిన అంజయ్యను కృష్ణయ్య కుటుంబం ఆరోపిస్తున్నట్లు ఇతర అధికార పార్టీ నాయకుపై హత్య, కుట్ర నేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. గోపాల్ నగర్‌లోని సర్వే నెంబర్ 174లో ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని పేదలతో కలిసి రామకృష్ణయ్య 6 సంవత్సరాలుగా అనేక పద్ధతుల్లో పోరాటం నిర్వహిస్తున్నారని చెప్పారు. 2 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీనుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి సమస్యను పట్టించుకోకుండా కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారుల అలసత్వం,పోలీసుల ప్రమేయంతో అధికార పార్టీకి కొమ్ము కాయడం వల్లనే ఈ హత్యకు దారి తీసిందన్నారు. ఈ ఘటనపై జనగామ ఎమ్మెల్యే హంతకుల కొమ్ముకాస్తున్నాడని ఎమ్మెల్యే ఎందుకు రామకృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శించారు. హంతకులకు సహకరిస్తున్న వారందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పేదలకు భూమి దక్కేవరకు దోషులకు కఠినంగా శిక్ష పడేంత వరకు సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆయన కుటుంబానికి అండగా ఉంటుంది అని అన్నారు.విశ్రాంత ఎంపీడీవో దారుణ హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, హంతకులను కఠినంగా శిక్షించాలి జిల్లాలో తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని, రామకష్ణయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 25 మందిపై కేసు నమోదు చేసి తర్యాప్తు చేయాలని, చిన్న రాంచెర్ల శివారులోని 174 సర్వే నెంబర్ లోగల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి హత్యకు సహకరించిన పోలీసులందరి పై చర్యలు తీసుకోవాలి జనగామ జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కమిషన్ వేసి ఆ భూములను కాపాడి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇప్పుడే రామకృష్ణయ్యకు ఘనమైన నివాళి అని అన్నారు. కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు, యాదగిరి, సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, బోడ నరేందర్, పోతుకునూరి ఉపేందర్, సుంచు విజేందర్, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, నాయకులు దూసరి నాగరాజు, ధర్మ బిక్షం, గంగాపురం మహేందర్, బూడిది అంజమ్మ, చీర రజిత, కొండ వరలక్ష్మి, అజ్మీర సురేష్ నాయక్, గాడి శివ, శిధిరాల ఉపేందర్, పోతుకునూరి కనకాచారి, కచగల వెంకటేష్, ఎండి రాజా, గాడిపెల్లి కృష్ణవేణి, కొమ్మగోని రాజు, కొండపాండు చంద్రకళ, గూడెం మహేశ్వరి, సేలం లీల, కర్రె కవిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్, ఖమ్మం జనగర్జన సభ పాలకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ - బండ్రు శోభారాణి పిలుపు

నవతెలంగాణ-పాలకుర్తి



నేడు ఖమ్మంలో జరగబోయే తెలంగాణజనగర్జన సభకు అధికారపార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు ఆటంకాలు సృష్టించిన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లాగా తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ జనగర్జన సభ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి బండ్రు శోభారాణి అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశానికి టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న అనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేపు ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్, జనగర్జన సభ పాలకుర్తి అసెంబ్లీ ఇన్చార్జ్ శోభారాణి పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారని, ప్రజాస్వామ్యక తెలంగాణ రాబోతుందని చెప్పారు. గతంలో ఖమ్మంలో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభను తలదన్నే విధంగా కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం సభకు ప్రజలు రాకుండా కేసీఆర్ ప్రభుత్వం అనేక అడ్డంకులు సష్టిస్తున్నారని, అందులో భాగంగానే ప్రభుత్వం సభకు బస్సులు ఇవ్వడం లేదని విమర్శించారు.

ఖమ్మంలో పాలకుర్తి గుండె చప్పుడు వినిపించాలి : అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

రేపు ఖమ్మంలో జరిగే జనగర్జన సభకు పాలకుర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి పాలకుర్తి ప్రజల గుండె చప్పుడు వినిపించాలని హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం సభకు ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ నేతత్వంలో, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిల సమక్షంలో పాలకుర్తి బిడ్డగా, ఆడపడుచుగా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, తొర్రూరు, రాయపర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, పెద్ద వంగర మండలాల అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి, జక్కుల రామ్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ధారవత్ సురేష్ నాయక్, పెద్ది కృష్ణమూర్తి, సురేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి : జక్కుల రామ్ రెడ్డి

తొర్రూర్ రూరల్: ఖమ్మంలో జూలై 2న జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం రోజున వివిధ గ్రామాలు సోమారం, గుర్తూర్, కంఠాయపాలెం, చింతలపల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి తిరుగుతూ ప్రజలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ సమక్షంలో పాలకుర్తి నియోజకవర్గం చెందిన హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల కుమార్ ఆయా గ్రామాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాసర్ల రంగయ్య, వడ్లకొండ కుమారస్వామి, ఏర్పుల బిక్షపతి, అన్వేష్ గౌడ్, సాగర్, నాల్లం ఉపేందర్, మాదాపూర్ శ్రీధర్, అహ్మద్ మధుకర్, కాసాని ఐలయ్య, ప్రశాంత్ గౌడ్, వేల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జన గర్జన సభను జయప్రదం చేయాలి

గార్ల : నేడు ఖమ్మం పట్టణంలో ఎస్ఆర్ గార్డెన్ ప్రాంగణంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జరిగే కాంగ్రెస్ జన గర్జన సభను జయప్రదం చేయాలని జడ్పీ టిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ,రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు తదితరులు హజరు కానున్న ఈబహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు.

అధైర్య పడద్దు అండగా మేమున్నాం

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - మరోసారి గులాబీ జెండా ఎగరేయాలి - ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-కొత్తగూడ



కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాల ప్రజలు అధైర్య పడోద్దని అండగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్,పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో పాటు మేమున్నామని ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ అతిథి గృహంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ప్రధానంగా కొత్తగూడ గంగారం మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న అటవీశాఖ సమస్యను పరిష్కరించడంతోపాటు నదీ జలాలతో ఏజెన్సీ మండలాల నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. దళిత బంధు, గృహలక్ష్మి ఇంకా ఇతర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివద్ధి పదంలో దూసుకుపోతుంటే ప్రతిపక్షాలు పనికట్టుకొని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మంలో పోడు భూముల హక్కుల కోసం హక్కు పత్రాలు ఇవ్వాలని రైతులు ధర్నా చేస్తే మీ కాంగ్రెస్ ప్రభుత్వం బుల్లెట్ల వర్షం కురిపించి రైతులను చంపారన్నారు. రైతులను చంపిన మీరు రైతుల కోసం పోరాటాలు చేశారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ ఏ పోరాటాలు, ఏ ఉద్యమాలు చేసిందని, మీ పార్టీలో పోరాటకారులు లేరు, ఉద్యమకారులు లేరని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల్లో ఎంతో చైతన్యం ఉందని మీరు చెప్పే అబద్ధాలు నమ్మరని అన్నారు. ఇప్పటికైనా అబద్దాలు చెప్పుకుంటూ గ్రామాల్లో తిరగడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల, కులాల ప్రజలకు, రైతులకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ వారి కష్టసుఖాలను పాలుపంచుకుంటూ సమస్యలను పరిష్కారం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ అభివద్ధిని ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ నుఆశీర్వదించి గెలిపించి గులాబీ జెండా ఎగరేయాలని ఏజెన్సీ మండలాల ప్రజలను,కార్యకర్తలను, పార్టీ నాయకులను కోరారు. విలేకరుల సమావేశానికి ముందు గుంజేడు ముసలమ్మ దేవాలయాన్ని దర్శించుకుని ముసలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోతు జవహర్లాల్ నెహ్రూ, బిఆర్ఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, బిఆర్ఎస్ యూత్ ములుగు నియోజకవర్గ నాయకులు గుగులోతు సురేష్, గంగారం మండల పార్టీ అధ్యక్షులు ఇరుప సూరయ్య, జిల్లా నాయకులు ఈసం సమ్మయ్య, ఎంపీటీసీలు మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, ననుబోతుల స్వప్న లింగన్న, సర్పంచులు అజ్మీరా రజిత రమేష్ నాయక్, పులుసం నారాయణ, అజ్మీర మంగమ్మ రవి, మండల పార్టీ నాయకులు భానోత్ వీరన్న, పసుల గట్టయ్య, ధనసరి శ్రీరాములు, దారం సమ్మయ్య, లెంకలపల్లి శ్రీను, చాగంటి నారాయణ, రాజన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా 12 రకాల వస్తువులను అందించాలి

పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజలకు రేషన్ షాప్‌ల ద్వారా 12 రకాల వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జులై 3న హైదరాబాద్‌లోని సివిల్ సప్లై ఆఫీసు ముట్టడి చేసేందుకు ప్రతి ఒకరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. రాయితీలు కార్పొరేట్లకు కాదు పేదలకు ఇవ్వండి అనే నినాదంతో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన ఉద్యమం జరుగుతుందన్నారు. ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు,రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు సన్న బియ్యం పంపిణీ చేయాలని, మంచి నూనె,కందిపప్పు,చింతపండు,చెక్కెర,టీ పొడి, ఉప్పు, కారం,పసుపు, గోధుమలు,పల్లీలు ఉచితంగా ఇవ్వాలని,వంటగ్యాసును సగం సబ్సిడీ ద్వారా అందించాలని కొత్తవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. పై డిమాండ్ కొరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన పేదలందరికీ కలిసి ప్రచారం చేయనున్నామని ఆయన అన్నారు. పేదలకు ఇవ్వాల్సిన రేషన్ సరుకులను మాత్రం ఉచితాలు సరికాదు అంటూ ఒక్కొక్కటి ఒక్కొక్కటి రద్దు చేసుకుంటూ నేడు చివరికి కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వాల విధానాల మూలంగా పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని అందుకు కారణం భౌహుళ జాతి కార్పోరేట్ కంపెనీల విచ్చలవిడి దోపిడే కారణం అన్నారు.

బ్యాంకులు, ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలకు మొండి చేయి చూపటం సరికాదని దీనిపైన రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకుడు ఇరుగు అనిల్ జిల్లా సహాయ కార్యదర్శి కందాల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 3850 కోట్ల స్కాలర్ షిప్‌లు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి రాష్ట్రంలో ఫీజుల పేరుతో పేద విద్యార్థుల దగ్గర అక్రమంగా డబ్బులు వసూళ్ళు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠ్య పుస్తకాలు, రెండు జతలు యూనిఫామ్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కలాం, గణేష్, మహేందర్, ప్రవీణ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-గార్ల

లయన్స్ క్లబ్ మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శనివారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ వైద్య అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అన్ని వత్తుల కంటే వైద్య వృత్తి ప్రధానమైనదని పేదలకు నాణ్యమైన వైద్యంను అందించిన వైద్యులను ప్రజలు దేవుళ్ళుగా భావిస్తారని చెప్పారు. ప్రభుత్వ వైద్యం మరింతగా పేద ప్రజలకు అందించడానికి వైద్యులు నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ టి.రాజేష్, వైద్యులు హన్మంతరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు తునగర్ విజయ్, సభ్యులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రావూక విమల్ కుమార్ జైన్,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిరుపేదలను ఆదుకోవడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

నవతెలంగాణ-నెల్లికుదురు

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ నాగవని, సర్పంచ్ ఉప సర్పంచ్ చింతకుంట్ల యాకన్న, చిర్రయాకాంతం గౌడ్, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు మద్ది లింగమూర్తి అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్స్ డే సందర్భంగా ఆ గ్రామంలోని ఆర్‌ఎంపి డాక్టర్లకు ఏఎన్ఎంలకు ఆశ వర్కర్లకు శాలువాతో సత్కరించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలకు షుగర్ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు డాక్టర్స్ డే పురస్కరించుకొని ఈగ్రామంలో ఉన్న ఆర్‌ఎంపీ వైద్యులు ప్రజలకు ఎనలేని సేవ చేస్తున్నారని వారికి శాలవాతో ఘనంగా సత్కరించి డయాబెటిక్ పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్స్, పండ్లను అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పేద విద్యార్థుల కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉద్దేశంతో వారికి నోటుబుక్కులను ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్స్‌లను పంపిణీ చేసే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే మా లయన్స్ క్లబ్ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి, పిడుగు మంజుల, యాకన్న లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గోపగాని మల్లేష్ గౌడ్,కోశాధికారి రాజు, సభ్యులు వేముల బాబ్జి, పరుపాటు వెంకటరెడ్డి, సొంటిరెడ్డి యుగంధర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కూరపాటి వెంకటేశ్వర్లు, జలక వీరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్‌ను ప్రారంభించిన ప్రధాని

నవతెలంగాణ-ములుగు



ప్రధాని నరేంద్ర మోడీ దృశ్య మాధ్యమం ద్వారా మధ్యప్రదేశ్ నుంచి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఆ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో 51హెల్త్ వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది, ఇతర అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు వీక్షించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జాకారం హెల్త్ వెల్నెస్ సెంటర్ నుండి వైద్యాధికారులతో, ప్రజా ప్రతినిధులుతో వీక్షించారు.ఇందులో వైద్యాధికారి డాక్టర్ అమూల్య, పిహెచ్‌సీ వైద్యాధికారులు, జడ్పిటిసి, ఎంపీపీ శ్రీదేవి, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, ఏఎన్ఎంలు, ఆశాలు వీక్షించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రక్తహీనతకు ముఖ్య కారణమైన సికిల్ సెల్ అను వ్యాధిని నిర్మూలించడం,ఈ వ్యాధి ఉన్నవాళ్ళ కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులతో పాటు రక్తహీనత కలిగి ఉంటారు.ఈ సికిల్ సెల్ వ్యాధికి ప్రపంచంలో కేవలం మూడు రకాల చికిత్సలు ఉన్నాయనీ హైడ్రాక్సి యూరియా, రక్త మార్పిడి, ఎముకలోని మూలుగ మార్పిడి, ఈ మూడు పద్ధతులు చాలా ఖరీదైనవి. చికిత్స కంటే నివారణ ముఖ్యమనే ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలలో ముఖ్యంగా ఆదివాసీలలో అవగాహన, వడపోత పరీక్షలు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అందులో భాగంగా సోమవారం నుండి బుధ శనివారాలు తప్ప మిగతా నాలుగు రోజులు పని దినాలలో మొదటగా పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు 45 బృందాలతో పరీక్షలు చేయనున్నారు. ఈ పరీక్షలు ఆధారంగా గిరిజన జనాభాలో ఎంత శాతం సికిల్ సెల్ ఎనీమియా ఉందని తెలుసుకునే అవకాశం ఉందని డిఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు,పిల్లలతల్లిదండ్రులు,ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కోరారు.

రామప్పను సందర్శించిన విదేశీయుడు

నవతెలంగాణ-వెంకటాపూర్



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో ప్రపంచ గుర్తింపు కాంచిన రామప్ప దేవాలయాన్ని ఫ్రాన్స్ దేశానికి చెందిన మిక్సర్ సందర్శించగా ఆలయ పూజారులు ఆలయంలోని రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు తీర్థ ప్రసాదాలు సమర్పించారు. అనంతరం టూరిజం గైడ్ గోరింటాకు విజయ్ కుమార్ విదేశీయునికి రామప్ప దేవాలయ చరిత్ర గురించి వివరించారు. అనంతరం విదేశీయుడు తన వెంట తెచ్చుకున్న కెమెరాల్లో రామప్ప దేవాలయ చుట్టూ ఉన్న శిల్పకళ సంపదను బంధించారు.

చౌకబారు మాటలు మానుకుంటే మంచిది

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

నవతెలంగాణ-ములుగు



ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విమర్శించే స్థాయి జవహర్లాల్ నాయక్‌గాని బిజెపి పార్టీకి గాని లేదని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగల రమణారెడ్డి అన్నారు.మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ గత వా రం రోజుల నుండి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ని కించపరుస్తూ విమర్శిస్తున్నారన్నారు. అయినా మౌనం వహిస్తూ ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని రమణారెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు జవహర్‌లాల్‌కు లేదనీ, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు అభివృద్ధి సంక్షేమ పథకాలు మన ఊరు మనబడి రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, కెసిఆర్ కిట్టు, దళిత బంధు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి హనుమంతుడు లేని ఊరు లేదు కేసీఆర్ పథకాలు లేని గ్రామం లేదనీ ఇటువంటి చౌకబారు మాటలు మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. దొంగల పార్టీ దొంగల కుటుంబం ఏదో రాబోయే ఎలక్షన్లలోనే తేలుతుందని అన్నారు.

పంట నష్టపరిహారం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని కొనియాడారు.మండలంలోని నల్లగుంట, పాపయ్యపల్లి గ్రామంలో మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి
ఆదివారం 2 జూలై 2023

ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో చదివిన విద్యార్థి ఐఐటీలో సీటు సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శనివారం తెలిపారు. ఇదే పాఠశాలలో 10వ తరగతి భూక్య మాయావతి అనేవిద్యార్థి ఇటీవల నిర్వహించిన ఐఐటి ఎంట్రెన్స్‌లో ఉత్తమర్యాంకు సాధించి పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఖరగ్పూర్ యూనివర్సిటీలో సీటు సాధించడంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని మాయవతిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, వల్లా వేణు, రాజకుమార్, విష్ణు, ఆర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముక్తీశ్వరాలయంలో పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరంముక్తేశ్వర దేవస్థానంలోశనివారం భక్తులు శని త్రయోదశ పూజలు అత్యధిక శతం చేశారుఈ సందర్భంగా భక్తులుతెల్లవారు జామున గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు అనంతరంశనీ త్రయోదశి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవస్థానముకు రెండు లక్షల పది ఈ సందర్భంగా దేవస్థానముకు రెండు లక్షల పదివేల ఆదాయం వచ్చిందనిఆలయ సిబ్బంది తెలిపారు.

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ, అడిషనల్ డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ సుధీర్ సింగ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చల్లా మధుసూదన్, డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ పద్మశ్రీ, వైద్యాధికారిని డాక్టర్ సుష్మ లను శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్యుడు కనిపించని దేవుళ్ళతో సమానం అని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైద్యులు ఎంతోమానసిక ఒత్తిడితో తమవృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని వైద్యులను కొనియాడారు. కోవిడ్ కష్ట కాలంలో డాక్టర్లు అందించిన సేవలు మరవలేని వని, ఈ సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, నవీన్‌రాజ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది బత్తిని సుదర్శన్ గౌడ్, పాలకుర్తి సదానందం, మాడిశెట్టి శ్రీనివాస్, ప్రతాప గిరిప్రసాద్, రజనీకాంత్, అంజద్ అలీ, విజయలక్ష్మి, విజయ, మేరీ, మనోజ, సరిత, త్రివేణి, రాధిక, వెంకన్న, నాగరాజు, రాజ్‌కుమార్, పృథ్వి, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



డాక్టర్స్ డే సందర్భంగా శనివారం హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్ లో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్‌చందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ స్మారకార్థం ప్రతి సంవత్సరం జూలై 1న వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యావైద్యరంగాల్లో డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చేసిన సేవలకు 1944 లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడిందని తెలిపారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా రెడ్ క్రాస్ వైద్యులను పాలకవర్గ సభ్యులు శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులుపుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం.శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళా రమణారెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు

భీమయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అటెండర్‌గా బాధ్యతలు నిర్వహించి శనివారం పదవీవిరమణ పొందారు. పదవీవిరమణలో భాగంగా ఓడిసిఎంఎస్ రామస్వామి నాయక్ మునుకుంట్ల భీమయ్యకి మెమెంటో అందించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు ముఖ్య కార్యనిర్వాణ అధికారి, దేవినేని వేణు కృష్ణ, వైస్‌చైర్మన్ డైరెక్టర్స్ వేములపల్లి సునీత, అశోక్, బత్తిని భాగ్యమ్మ, భూషబోయిన రాజు, మేకల కుమార్ స్వామి, బుద్ధ తిరుపతి, లక్ష్మణ్, గంగాధర్ రమేష్, జాడి అచ్చితం, అన్నంనేని రవీందర్‌రావు, మోకాళ్ళ వెంకటేశ్వర్లు, మెరుగు రాజు,అశోక్, కొమురయ్య, సర్వర్‌మియా, శ్రీకాంత్, బిక్షపతి, వంశీ వీరేష్‌లు పాల్గొన్నారు.

చింతనెక్కొండలో కరెంటు కోతలు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలోని సబ్‌స్టేషన్‌లో సరైన సిబ్బంది లేక కరెంటు సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. చీటికి మాటికి కరెంటు కోతలు విధిస్తూ స్థానిక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతుంటే మరో వైపు సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదని గ్రామస్థులు ఆరోపించారు.సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు పునరావతం అవుతున్నాయని చెబుతున్నారు.కరెంటు కోతలు గత కొన్ని రోజులుగా ఇలానే జరుగుతున్న సిబ్బంది,స్థానిక అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు వర్షాకాలం వచ్చిందనే సంబురం కంటే వేసవిని తలపించే ఉష్ణోగ్రతలు,ఉక్కపోత తో చిన్నపిల్లలు,వద్దులు కరెంటు కోతలు అమలు చేస్తున్న క్రమంలో ఇబ్బందులు పడుతున్నారు.గత వేసవి లో ఇలాంటి కరెంటు కోతలతో మాటి మాటికి ట్రిప్ కావడం తో ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులు, టివిలు,ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, బల్బులు సైతం కాలిపోయాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు సబ్ స్టేషన్ లో ఏవైనా సమస్యలు వున్నట్లయితే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలో ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంలో 65 శాతం సబ్సిడీతో జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. జీలుగ విత్తనాలు అవసరమైన రైతులు భూమి పట్టా పాస్‌బుక్, వ్యక్తిగత ఆధార్ జిరాక్స్‌లతో వ్యవసాయ అధికారులు సంప్రదించి అనుమతి పొందిన అనంతరం విత్తనాలను సంబంధిత సేవకేంద్రాల నుండి పొందాలని తెలిపారు. జూలై 7 వరకు 65శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

పకడ్బందీ ఏర్పాట్ల మధ్య గ్రూప్ -4 పరీక్షలు

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-4 ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించిన నాటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎలాగైనా ఉద్యోగం సాధించాలని తపనతో యువత కటోర శ్రమతో గ్రూప్-4 పరీక్షలకు సిద్ధపడి శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్షలను రాసేందుకు మొదటిసారిగా పరకాల పట్టణ కేంద్రంలో 2,304 విద్యార్థులకు మండలంలోని మలకపేట సాంఘిక సంక్షేమ గురుకులం, పట్టణంలోని ఎస్సార్ పాఠశాల, ఎస్‌వి కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఎమ్మారెడ్డి కళాశాల, శారదపాఠశాలల్లో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో ప్రశాంతంగా పరీక్షలు జరిగేటట్లు ఏర్పాటు చేసి నిర్వహించారు. సిఐ కిషన్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

అధికారుల నిర్లక్ష్యంతో గురుకులం సీటు కోల్పోయిన నిరుపేద విద్యార్థిని

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అధికారుల తప్పిదముతో గురుకుల పాఠశాలలో విద్యార్థిని సీటు కోల్పోయిన సంఘటన మండలంలోని దామెరా గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన గొర్రె రవి-రమ లకు ముగ్గురు ఆడ పిల్లలు, వీరిది పేద కుటుంబం రవి గ్రామ పంచాయతీ పంపు డ్రైవర్ పనిచేస్తాడు.ఇద్దరు కుతుర్లను ఎల్కతుర్తి లోని సోషల్ వెల్ఫేర్ లో చదివిస్తున్నాడు.అలాగే చిన్న కూతురు సమీక్షను 5వ తరగతి గురుకుల్ లో చేర్పించుటకు ప్రవేశ పరీక్ష రాయించాడు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది.గురుకుల కౌన్సిలింగ్ లో సీటు మహబూబాద్ గుమ్మడూరు బాలుర ఏంజెపిలో సీటు వచ్చింది.బాలుర గురుకులంలో మా బిడ్డకు సీటు రావటం ఏంటని తల్లిదండ్రులు ఆశ్చర్య పోయారు.ఈ విషయం పై అధికారులను సంప్రదించగా రెండవ దఫా కౌన్సిలింగ్‌లో సరి చేసి సీటిస్తామని తెలిపినట్లు బాలిక తండ్రి తెలిపాడు. నిరుపేదైన తమ కూతురికి న్యాయం చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను వేడుకుంటున్నారు.

వైఎస్ఆర్ టీపీ నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-హన్మకొండ

శనివారం మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో క్యాతంపల్లి కి చెందిన వై యస్ ఆర్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షులు కాశీమ్ పాషా అదేవిదంగా నాయకులు సయ్యద్ కాశీమ్, సయ్యద్ బషీర్, బుర్ర కష్ణా రెడ్డి, ఓదెలు, రవి గుండేటి , తీమూర్తి, ముంజల విజయ్. హరికష్ణ, వినయ్ మరియు మహేష్ కుమార్ పలువురు నాయకులు వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కొత్తగా చేరిన నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి జంగా రాఘవరెడ్డి ఆహ్వానించారు.

హసన్‌పర్తి లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట



నవతెలంగాణ-హసన్‌పర్తి

లయన్స్ క్లబ్ హసన్‌పర్తి క్లబ్ అవార్డుల ను సొంతం చేసుకుంది. ఎక్సలెన్స్ అధ్యక్షుడిగా గంటబాలకృష్ణ, కమిటెడ్ కార్యదర్శిగా శ్యాంసుందర్, కమిటెడ్ కోశాధికారిగా ఇనుముల కపాకర్, బెస్ట్ హెల్త్ క్యాంపులు, బెస్ట్ చిన్న పిల్లల్లో కాన్సర్ పై అవగాహన సదస్సు, బెస్ట్ హంగర్ రిలీఫ్ కార్యక్రమాలు బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్ అవార్డులను తీసుకోవడం జరిగింది. అలాగే లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ జిల్లా 320ఎఫ్ ప్రశంస అవార్డుల ప్రధానోత్సవం జనగామ జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లీడర్షిప్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ దివి అజిత్ కుమార్‌కు షైనింగ్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డును జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశు రాములు, మల్టిపుల్ చైర్మెన్ ఎం.విద్యాసాగర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అజిత్ కుమార్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో జిల్లా లీడర్షిప్ కోఆర్డినేటర్‌గా నాయకత్వంపై శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మన జిల్లా లో 1360 లయన్ సభ్యులు శిక్షణ అందించడం జరిగిందని మల్టిపుల్ (తెలంగాణ) స్థాయిలో నెంబర్ వన్ స్థానంలో ఉండటంవలన ఈ అవార్డును ప్రదానం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మెన్ గంగారపు రజనీకాంత్, చెన్నూరు శ్రీనివాస్, రాంగోపాల్ రెడ్డి, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి

మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని 250,251,252వ బూత్ లలో మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో అల్పకలిక విస్తరక్‌గా విచ్చేసిన చంద్రశేఖర్‌తో పాటు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ పర్వతగిరి పట్టణ కేంద్రంలోని బూత్లో ఇంటింటికి తిరుగుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

పరకాల : మేరా బూత్ సబ్సే మజ్బుత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ,కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల్లో, పట్టణ కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి అదేవిదంగా నడికుడ మండలంలోని ప్రతి గ్రామం ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతిలు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో స్థానిక పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు .

హసన్‌పర్తి : భారతదేశ సంరక్షణలో భాగంగా ప్రతి ఇంటికి బీజేపీని చేర్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని డివిజన్ విస్తారక్ వేలాయుదం అన్నారు. హసన్‌పర్తి 66వ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూత్ ప్రతిష్టాత్మక మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమానికి డివిజన్‌కి స్వల్పకాలిక విస్తారక్‌గా వేలాయూదం పాల్గొని డివిజన్‌లోని బూత్ అధ్యక్షులతో శక్తికేంద్రం ఇంచార్జ్‌లతో తదితర కార్యకర్త నాయకులతో పార్టీ సిద్ధాంతాల గూర్చి మాట్లాడి ప్రతి ఇంటా బీజేపిని చేర్చాలని తెలియజేసారు. రాష్ట్రంలోని కుటుంబ పాలనని అంతంచేయాలని పేర్కొన్నారు.

సాయిచంద్‌కు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి

నవతెలంగాణ-సంగెం

ప్రముఖ కళాకారుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచందు ఆకాల మరణం చెందడంపై లోహిత గ్రామ కళాకారుడు బొమ్మెర నగేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీసి,శ్రద్ధాంజలి ఘటించి,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాపుల కనపర్తిసొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్ గౌడ్,చెవ్వ రాజ్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ ల్యాదళ్ల యాదగిరి, వార్డు మెంబెర్ ల్యాదల్ల రమణ,అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా వైద్యుల ఫైనల్ క్రికెట్ మ్యాచ్

నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య సేవల్లో నిత్యం బిజీ బిజీగా గడిపే డాక్టర్లు అన్ని మరిచిపోయి ఆటలతో ఉల్లాసంగా గడిపారు. వైద్యులు అందరూ కలిసి కొన్ని టీములుగా ఏర్పడి క్రికెట్ పోటీలను క్రీడా స్ఫూర్తితో నిర్వహించుకున్నారు. 15 రోజులుగా జరిగిన ఈ క్రికెట్ పోటీలలో విజేతలను నిర్ణయించే ఫైనల్ మ్యాచ్ జాతీయ వైద్యుల దినోత్సవం రోజు కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పోటీలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, గార్డెన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాళీ ప్రసాద్ టీం విజేతగా నిలిచింది. క్రికెట్ కప్పుతో వైద్యులు అందరూ కలిసి సంబరాలు జరుపుకుంటూ ఫోటోలు దిగి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ వద్దిరాజ్ రాకేష్, సెక్రటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, భగీరథ్, ప్రభాకర్, ప్రవీణ్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

ముత్యా కిడ్నీ సెంటర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-మట్టెవాడ

హన్మకొండ పట్టణంలోని ముత్యా కిడ్నీ సెంటర్‌లోని యూరాలజిస్టులు 25 ఏళ్ల మహిళకు సంతానలేమి(ఇన్ఫెర్టిలిటీ)కి సంబంధించిన పరిశోధనలు చేస్తున్నపుడు ఎడమ కిడ్నీలో5 సెంటీమీటర్ల కణితి ఉన్నట్లు నిర్ధారణ అయింది. 'పార్షియల్ నెఫ్రెక్టమీ' అని పిలువబడే ఈ ప్రక్రియ ద్వారా వైద్యులు చికిత్స చేశారు. ముత్యా కిడ్నీ సెంటర్‌లో డాక్టర్ బచ్చు చందు కృష్ణ, డాక్టర్ మన్నెం శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ వై.కష్ణ (అనస్థీషియాలజిస్ట్) నేతత్వంలో ఈ అద్భుతమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అనుభవజ్ఞులైన యూరాలజిస్ట్‌ల బృందంతో ఈ సంక్లిష్ట శస్త్ర చికిత్సలను గతంలో హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహించేవారు. నేడు వరంగల్‌లో ఈ శస్త్రచికిత్స చేయడం మైలురాయి అని యూరాలజిస్ట్ డాక్టర్ బచ్చు చందుకృష్ణ పేర్కొన్నారు. వరంగల్ ట్రై సిటీలో ముత్యా కిడ్నీ సెంటర్ ఏకైక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అని, అంకితమైన యూరో-నెఫ్రాలజీ వైద్యుల ద్వారా కిడ్నీ సంబంధిత సమస్యలన్నింటికీ ఒకే గొడుగు కింద సమగ్ర సంరక్షణ అందిస్తున్నామని డాక్టర్ చందుకృష్ణ వెల్లడించారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరిలో గ్రూప్-4 ఎగ్జామ్స్ ప్రశాంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ స్కూల్ వద్ద ఏర్పాట్లను ఎస్సై దేవేందర్ పరిశీలించారు. పర్వతగిరి లోని జెడ్పిహెచ్ఎస్, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాల లో మొత్తం 960 మంది అభ్యర్థులు గ్రూప్-4 పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్స్ ఆర్.సమ్మయ్య, ఎండి జలీల్, శ్రీదేవిలు తెలిపారు. ఈ సెంటర్ ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై డి.దేవేందర్ తెలిపారు.

తల్లి పరీక్షలో.. తండ్రి కుమారుడి లాలనలో

నవతెలంగాణ-శాయంపేట



45 రోజుల కుమారుడిని భర్తకు అప్పగించి తల్లిగ్రూప్-4 పరీక్షకు రాయడానికి వెళ్లగా తండ్రి పసిబాలుడిని లాలిస్తూ ఉండడం శనివారం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన ముక్క కిషోర్ నవ్యకు 45 రోజుల కుమారుడు దివ్యాన్ష్ కుమార్ కలడు. నవ్య తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షకు శాయంపేట మండల కేంద్రంలో నవోదయ ఉన్నత పాఠశాలలో హాజరైంది. భార్య పరీక్షకు వెళ్లడంతో భర్త కిషోర్ పసిబాలుడుని ఉదయం నుండి సాయంత్రం వరకు చెట్టు నీడలో లాలించారు.

సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా దామెర నరసయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా తతీయ మహాజనసభ శనివారం దామెర నర్సయ్య అధ్యక్షతన జరిగినది. శుభ సాయి కాలనీలో జరిగిన ఈ మహాజన సభ కార్యక్రమములో వార్షిక నివేదికను కార్యదర్శి తేరాల యుగంధర్ ఆర్థిక లావాదేవీలను కొండబత్తిని రాజేందర్ ఆర్థిక కార్యదర్శి ప్రవేశపెట్టగా సభ ఆమోదించినది ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దామెర నరసయ్య (రిటైర్డ్ డిఎస్‌పీ) ఉపాధ్యక్షులుగా శ్రీ నాగులగాం నరసయ్య , కార్యదర్శిగా తేరాల యుగంధర్, సంయుక్త కార్యదర్శి మచ్చిక నరసింహారామయ్య చిదురాల సత్యానారాయణ ఆర్థిక కార్యదర్శిగా కొండబత్తిని రాజేందర్ కార్యవర్గ సభ్యులుగా గంటి సాంబయ్య గోకారపు రాజేందర్ కన్నూర్ ఉపేంద్ర చారి అనుగం జనార్దన్ హనుమాండ్ల ప్రభాకర్ రెడ్డి , బెండల అర్జునరావు , గంగారపు యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 53, 55, 56, 57 డివిజన్లలో సర్వే నిర్వహించి వయోవద్ధుల సమాచారం సేకరించుటకు తీర్మానించినారు ఎన్నికల నిర్వహణ అధికారిగా కజాంపురం దామోదర్ విధులునిర్వహించారు. ఎన్నికైన నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కజంపురం దామోదర్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం ప్రతిజ్ఞ చేయించారు వందన సమర్పణతో మహాజన సభ విజయవంతంగా ముగిసినది.

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేనం లింగయ్య కుటుంబాన్ని శనివారం ఎంపిపి పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ పార్టీ అండగా ఉంటుందని ఓదార్చి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలోపల్లెర్ల మదు, పుప్పాల రాజు, సేనం తిరుపతి, కుమార్, మల్లయ్య అశోక్ పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లుగా కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ మాట్లాడారు జూనియర్ కళాశాలలో 192 మంది అభ్యర్థులు,జిల్లా పరిషత్ పాఠశాలలో 280 మంది అభ్యర్థులు పరిక్షకు హజరైనట్లుగా తెలిపారు.పరిక్షలు ఉదయం 10 గం నుంచి మద్యాహ్నం 12-30 తిరిగి 2-30 సాయంత్రం 5-00 గంటల వరకు జరిగాయన్నారు.పరీక్ష కేంద్రాలను కాటారం సిఐ రంజిత్ రావు,కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ లు సందర్శించి భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి,కొయ్యూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లికి చెందిన సర్పంచ్ చిర సుమలతవిజయ్‌కుమార్ అమ్మమ్మ జయలక్ష్మీ దశదినకర్మ శనివారం మడిపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షుడు వట్టె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్, బండ చంటిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు మాచర్ల మహెందర్, జక్కుల శ్రీనివాస్, గాదం సంద్యారాణి, శ్రీధర్, జంపాల రమేష్, ముంజ జలందర్, కాందారి కిరణ్, వెల్లందుల నిరంజన్, ముంజ పవన్ తదితరులున్నారు.

సాయిచంద్ మృతి కళా రంగానికి తీరని లోటు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కవి గాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర ఇడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు మతి పట్ల, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు సాయి చందు చిత్రపటానికి టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి, మాజీ జెడ్పిటిసి జొన్నతుల రాంరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, సర్పంచ్ కుండే మల్లయ్య ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుల స్వామి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఉప సర్పంచ్ కందికొండ విజయ్, బర్ల దేవదాస్, కందిక సునీల్, పరకాల కొమురయ్య, నర్మెట్ట యాదగిరి, కౌడగోని రాజీరు, నరసయ్య ,రాజారాం, సాదు నర్సింగరావు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారెపాక నవీన్, అజయ్ ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గవిచర్లలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నవతెలంగాణ-సంగెం

లయన్స్‌క్లబ్ కనకదుర్గ ఆధ్వర్యంలో మండలంలోని గవిచర్ల గ్రామాన్ని దత్తత తీసుకొని శనివారం డాక్టర్స్ డే సందర్భంగా గ్రామంలో వైద్య సేవలు అందించారు. ప్రత్యేక కార్యాలయంను సంగెం జడ్పిటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ దోనికెల రమ, ఎంపిటిసి గూడ సంపత్ రెడ్డిలతో క్లబ్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బందిని ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకుంటారన్నారు. అనంతరం ప్రైవేట్ డాక్టర్‌లను, ఆశ వర్కర్స్‌ను ఘనంగా సత్కరించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. షుగర్ వ్యాధి పరీక్షలు,క్యాన్సర్ వ్యాధి,నేత్ర దానంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆకుల వనజ, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి శశికళ, సభ్యులు వేలూరి రాజశేఖర్, జోన్ చైర్ పర్సన్ చంద్రశేఖర్, రీజినల్ చైర్‌పర్సన్ పద్మజారావు, ఉపసర్పంచ్ యాకయ్య, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిటర్‌ను సన్మానించిన భారతి చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ-మట్టెవాడ



ఆడిటర్స్ డే పురస్కరించుకొని వరంగల్ లోని డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్లోని అండర్ బ్రిడ్జి ప్రాంతంల నివాసముంటున్న ప్రముఖ ఆడిటర్ భగవాన్‌దాస్ ముందడని వారి ఆఫీసులో ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆడిటర్‌గా భగవాన్‌దాస్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలకు ఆడిటింగ్ సేవలు ఉచితంగా అందజేయడం సేవా సంస్థలపై ఆయనకు అన్న అభిప్రాయాన్ని తెలియజేస్తుందన్నారు. అలాంటి వ్యక్తి తమ ఆర్గనైజేషన్‌కు సేవలు అందజేయడం గర్వకారణంగాభావిస్తున్నామనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రస్ట్ కోఆర్డినేటర్ మోహన్ వారణాసి, దామోదర్, లలిత్ కుమార్, డాక్టర్ కష్ణ కాంత్, ప్రొఫెసర్ శిరుప కష్ణ, కేశవ్, జగ్దిష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి పరిశీలించారు జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండాబందోబస్తులో పోలీసు అధికారులకు సూచనలు చేశారు. మండలంలో ఏర్పాటు చేసిన నాలుగుసెంటర్లను ఎస్సై అభి నవ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్టర్ తస్లీమా మహమ్మద్‌ను శనివారం ఉపసర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు పోతర్ల అశోక్‌యాదవ్, ఘనపూర్ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, డాక్టర్ రమేష్, దౌడు సుమలతలు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు.

వైద్యులు...దైవదూతలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వైద్యులు దైవదూతలని గ్రామీణ సీనియర్ వైద్యుడు,తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ శనివారం పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మణిస్తారని, దైవం మానవతారమే వైద్యుడని కొనియాడారు. ప్రపంచాన్ని అవతలకుతలం చేస్తున్న వైరస్‌లపై నిత్యం పోరాటం చేస్తూ తమ ప్రాణాలనుఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలని వైద్యులు కాపాడుతున్నారని తెలిపారు. భారతీయ వైద్య రంగంలో వ్యక్తిత్వంతో పా టు అన్ని తరాలకు ఆదర్శంగా డాక్టర్ బిసి.రాయ్ జయంతిని ఏటా జులై 1న నిర్వహిస్తున్నారుని, ఇదే రోజు న డాక్టర్స్ డే జరుపుకుంటున్నారని వివరించారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 4న నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య శనివారం కోరారు. భవిష్యత్ తరాల కోసం ఆనాడు త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను చాటి చెప్పాలనే ఆలోచనతో మంథని బొక్కలవాగు వంతెనపై మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధుకర్ శ్రీకారం చుట్టినట్లుగా తెలిపారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్‌నేత, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు హజరుకానున్నట్లు ఆయన చెప్పారు. విగ్రహవిష్కరణకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రామలిగేశ్వరస్వామి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లిలో శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శనివారం 2వ వార్షికోత్సవం శని త్రయోదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం దేవతా మూర్తులకు పంచామృత అభిషేకం, రుద్ర హోమం, తీర్థ ప్రసాదముల వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజ్‌కుమార్, సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి, ఒద్దుల రజిత సుదర్శన్ రెడ్డి, రెడ్డి రాజిరెడ్డి, వీరారెడ్డి సదానందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రారంభమైన మైసమ్మ ఊరు కొలుపు ఉత్సవాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో గడి మైసమ్మ తల్లీ-ఊరుకొలుపు ఉత్సవాలు శనివారం శనివారం ప్రారంభమయ్యా యి. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి సర్పంచ్ శ్రీపతిబాపు, గ్రామ పెద్దలు, ప్రజలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా బయలు దేరి గ్రామ ప్రధాన వీధుల్లో ఉత్సవ జెండాలను ఎగురవేశారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు, పోచమ్మలకు మొక్కులు చెల్లించారు. గ్రామ పొలిమేరల్లో నాలుగు దిక్కుల గ్రామ పూజారులు పంబాల లెల్ల పాటల నడుమ ఊరు కట్టడి ధ్వజస్తంభాలస్థాపన కన్నుల పండుగగా జరిగింది. గ్రామం సుభీక్షంగా ఉండాలని గ్రామ పెద్దలు ప్రకృతి దేవతలను వేడు కున్నారు. గ్రామాన్ని దుష్ట పీడశక్తుల నుండి రక్షించాలని మొక్కులు చెల్లించారు.ఆచారాలను సంప్రదాయాలను గౌరవించడం తమ కర్తవ్యంగా భావించి ఊరు కొలుపు ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. నేడు ఆదివారం ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు గ్రామంలోకి రాకపోకలు ఉండవని,ఊరు కట్టు తో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, గ్రామపెద్దలు, నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

బీమా చేయండి...ధీమాగా ఉండండి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీమా చేయండి..ధీమాగా ఉండండి అని పోస్టల్ అధికారులు చెప్పారు. ఇందులో భాగంగా మండలంలోని వళ్లెంకుంటలో పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితి సిబ్బందితోపాటు గ్రామస్తులు దాదాపు వందమందికి 18నుంచి 65 ఏళ్ళ లోపు వారికి పర్సనల్ యాక్సిడెంట్ బీమా పాలసీ చేయించారు. రూ.399 ప్రీమియం చెల్లింస్తే రూ.10 లక్షల ప్రమాద బీమా పాలసి ఐదు సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. యాక్సిడెంట్ డెత్ రూ.10 లక్షలు, శాశ్వత మొత్తం వైకల్యం రూ.10 లక్షలు, శాశ్వత పాక్షిక వైకల్యం రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు పక్షవాతం కవరేజ్ రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు వైద్య ఐపిడి రూ.60 వెలు, ప్రమాదవశాత్తు వైద్య ఖర్చులు ఐపిడి రూ.30 వేలు, అంత్యక్రియలకు రూ.5వెలు చెల్లిస్తారని తెలిపారు.

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోశనివారం జిల్లా ప్రభుత్వ పాఠశాలలోగ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు పరీక్ష నిర్వాణాధికారి బొల్లం సతీష్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రానికి 288 మందికి 222 హాజరైనట్టు 66 మంది హాజరు కాలేదని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాన్ని తహశీల్దార్ మాధవి, ఎస్ఐ రాజకుమార్ ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎంపీపీ రాణిబాయ్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. కొంతమంది అభ్యర్థులు పరీక్ష కేంద్రం వచ్చి అడ్రస్‌లో తికమక పడ్డారు.

కేంద్రం సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చాలి

నవతెలంగాణ-కాటారం

మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని ఒడిపిలవంచ, గూడూరు, రఘుపల్లి, వీరాపూర్, గంగపురి, దామరకుంట గ్రామాలలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని బిజెపి మండల నాయకులు పూసల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ 9 ఏళ్లలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటింటికి తెలియజేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ శ్రీహరి, రాజు, కట్టెకోళ్ల పర్వతాలు, ఆత్మకూరి రమేష్, బద్ది రాజయ్య, వెంకటయ్య, ప్రణయ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మగర్జన మండల కో-కన్వీనర్‌గా నాగార్జున

నవతెలంగాణ-సంగెం

ఈనెల 9వ తేదీ ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించనున్న బ్రహ్మ గర్జన కార్యక్రమానికి సంగెం మండల కో కన్వీనర్ గా అప్పే నాగార్జునశర్మను తెలంగాణ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు వెన్నెంపల్లి జగన్మోహన్ శర్మ నియమించారు. ఈ సందర్భంగా నాగార్జున శర్మ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలను అప్పగించిన పెద్దలకు నాకర్తవ్యాన్ని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని తెలిపారు. బ్రాహ్మణ హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం జరిగే పోరాటానికై సంగెం మండల బ్రాహ్మణ సభ్యులు 9న హైదరాబాదులోని సరూర్ నగర్‌లో జరిగే బ్రహ్మ గర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్ పార్టీకి పలువురు రాజీనామా

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, మండల ముఖ్య నాయకులు శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండలంలోని పొంగులేటి కోరంల క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి వర్గీయులు ప్రజా ప్రతినిధులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల మాజీ ఎంపీపీ గుగులోతు జయశ్రీ, మిర్యాలపేట ఎంపీటీసీ సనప సోమేశ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, మిర్యాలపెంట సర్పంచ్ గెలికి వెంకన్న, కొత్తగూడెం సర్పంచ్ చింత రమణ, మొట్ల తిమ్మాపురం సర్పంచ్ బిజ్జా స్వరూప, కోయగూడెం సర్పంచ్ పూనెం మనీ రమేష్, వెంకటాపురం సర్పంచ్ కల్తి కష్ణవేణి, సొసైటీ డైరెక్టర్ నద్దునూరి యశోద లింగయ్య, కాచనపల్లి ఉపసర్పంచ్ బొమ్మెర పాండు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మండల నాయకులు రాసమళ్ళ నాగేశ్వరావు, నందగిరి భద్రయ్య, బొగ్గరపు నాగేశ్వరావు, పెద్దినేని వెంకటేశ్వర్లురావు, పగడల శ్రీనివాస్, తునికిపాటి క్రాంతి, సుమన్, మండ నాగరాజు, జక్కుల దేశ్వరరావ్, యాస చంద్రరావు, చాట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాం నీటిలో పడి విద్యార్థి మృతి

నవతెలంగాణ-బయ్యారం



చెక్ డ్యాం నీటిలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ కాలనీకి చెందిన షేక్ ఉమర్ యాసిన్(14) శుక్రవారం పాఠశాల సెలవు రావడంతో ఈతకు వెళ్లి మడుగులో పడి గల్లంతైనట్లు తెలిపారు. దీంతో బాధిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమాదేవి శుక్రవారం రాత్రి గజ ఈతగాళ్లతో అనుమానం ఉన్న నీటి మడుగులో గాలింపు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో గాలింపులో విద్యార్థి ఆచూకీ లభించలేదు. చీకటి పడటంతో మరల శనివారం ఉదయం చెక్ డ్యామ్‌లో గాలింపు చేపట్టారు. ఈ గాలింపులో బాలుడి మృతదేహం లభించింది. బాలుడు మృతితో వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.


జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పరామర్శ...

ఈతకు వెళ్లి అలిగేరు వాగులో పడి చనిపోయిన షేక్ హుస్సేన్ కుమారుడు ఉమర్ యాసిన్ పార్థివ దేహానికి శనివారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీర బోయిన కవిత - సంపత్, బిఆర్ఎస్ నాయకులు బాషా, కమల్, సైదులు, జానీ, ఖాసిం, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జనగర్జన సభ విజయవంతం చేయాలి : పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

రాహుల్ గాంధీ ఖమ్మం జనగర్జన సభకు జిల్లా నుండి వేలాది మంది తరలి వచ్చి విజయవంతం చేయాలనికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరై మాట్లాడుతూ రాహుల్ గాంధీ నేడు ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే జనగర్జన సభకు ముఖ్య అతిథిగా మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ విచ్చేస్తున్న శుభ సందర్భముగా ములుగు జిల్లా నుండి వేలాదిగా తరలిరావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చరిత్రలో కనీ, విని ఎరుగని రీతిలో నాలుగు లక్షల మంది జనాభాతో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభ జరుగుతుందని, అట్టి సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా 35 మంది మాజీ ఎమ్మెల్యే, ఎంపీ, ఇతరత్రా హోదాలు కలిగిన వారు కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఖమ్మం సభ నుండి తొలి అడుగు వేస్తున్నామని, జిల్లా నుండి వేలాది మంది ఖమ్మం సభకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఖమ్మంలో సభకు జనాలు రాకుండా తెలంగాణ రాష్ట్ర సర్కారు కుటిల ప్రయత్నాలు చేపడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయ భ్రాంతులకు గురి చేసిన కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితిలో అయిన ఖమ్మం సభకు విచ్చేసి రేపు అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రొమ్ము విరిచి యావత్తు దేశానికే సంకేతాలు పంపేలా కదలిరావాలని కోరుతూ, ప్రధాని అయ్యే అవకాశం ఉన్న అవకాశాన్ని వదులుకున్న రాహుల్ గాంధీకి, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు మేమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నామని తెలియజేయడానికి వేలాదిగా తరలి వచ్చి జనగర్జనసభలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గర్జించి కాంగ్రెస్ సత్తాను నిరూపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, నల్లెల భరత్, మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి.షకీల్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ములుగు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లావుల అశోక్, బోడ రఘు, ఒడ రాజు, ఒరుగంటి అనిల్ నాయకులు పాల్గొన్నారు.



గిరిజన రైతులను మోసం చేసి అక్రమ పట్టాను పొందిన కౌలు రైతు

గిరిజన భూములను కబ్జాచేసిన బెదిరింపులకు పాల్పడుతున్న ఎంపిటిసి కుటుంబ సభ్యులు - ఎదురు తిరిగిన గిరిజన రైతులు

నవతెలంగాణ- దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ శివారు సర్వే నంబర్ 245/1/1,246/2/2లో గల నాలుగున్నర ఎకరాల వ్యవసాయ భూమిని దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ కుటుంబ సభ్యులు గిరిజన రైతుల వ్యవసాయ భూమిని కబ్జా చేసి అక్రమ పట్టా చేయించుకున్నారు. దీనిపై రెవెన్యూ, పోలీసులకు పిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో విసిగి విసిగి పోయిన గిరిజన రైతులు శనివారం కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలివెళ్లి వ్యవసాయ భూమిలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నించారు. అడ్డుకున్న ఎంపీటీసీ కుటుంబ సభ్యులకు, గిరిజన రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బాధిత రైతులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ తన తండ్రి హచ్యా నాయక్ కటిక దరిద్రంలో ఉండి పూట గడవని స్థితిలో అప్పటి టిడిపి ప్రభుత్వంలో పంపిణీ కాబడిన డీజిల్ ఇంజన్ల శిస్తును చెల్లించడానికి గాను అనుమాండ్ల నారాయణ రెడ్డి అనే రైతుకు కౌలుకు ఇవ్వడం జరిగిందని, తదనంతరం కుటుంబ పెద్దలు మరణించడంతో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం జరిగిందని, కాలక్రమేన లీజు తీసుకున్న నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా తమ వ్యవసాయ భూమిని పట్టా చేయించుకున్నారని, ఇదే విషయమై నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను నిలదీయగా భూమి తనదేనని ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత కొన్ని ఏళ్లుగా పోలీసు, రెవెన్యూ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి విసుగు చెందిన గిరిజన రైతులు సంబంధిత వ్యవసాయ భూమిలో ట్రాక్టర్లతో దున్ని గుడిసెలు వేసేందుకు పూనుకున్నారు. అధికార పార్టీ పేరు చెప్పుతూ అగ్రకుల అహంతో గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ నాలుగున్నర ఎకరాల భూమిని కబ్జా చేసి, గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, తప్పుడు ధ్రువీకరణలతో రికార్డులను తారుమారు చేసి గిరిజనుల జీవితాలతో ఆటలాడుతున్న ఎంపిటిసి కుటుంబ సభ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాగే తమ వ్యవసాయ భూమి తమకు దక్కేల తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కాగా గిరిజన రైతులకు మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా గిరి నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చలి వెంకన్న మద్దతు పలికుతూ గిరిజన రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత గిరిజన కుటుంబ రైతులు బానోతు బిక్ష, గున్న, సేవూరి, కంసాలి, బాలాజీ, రెడ్డి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో గ్రూప్-4 పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216 అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 188 అభ్యర్థులు హాజరైనట్లు పరీక్షల నిర్వాహకులు, కళాశాల ప్రిన్సిపల్ జిలకర వెంకన్న తెలిపారు. అదేవిధంగా పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సెంటర్లో 144 మంది హాజరు కావాల్సి ఉండగా 123 మంది పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోంది దివాకర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ సిహెచ్.కరుణాకర్ రావు తెలిపారు. మొత్తం మీద పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్ష రాసేవారికి అవసరమైన వైద్య, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించారు.

లింగాలఘనపురం : మండల కేంద్రంతో పాటు నెల్లుట్ల గ్రామ శివారు శ్రీనివాస నగర్ కాలనీలో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో, నెల్లుట్ల శివారు శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ గాయిత్రీ డిగ్రీ కళాశాల, ఎస్ పిఆర్ పాఠశాలలో గ్రూప్4 పరీక్షలు నిర్వహించారు. ఏసిపి రఘుచందర్, డిఎల్పిఓ పార్థసారధి, ఏర్పాట్లు పరిశీలించారు.

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 29 పరీక్షా కేంద్రాలకు 29 మంది ప్రత్యేక అధికారులను, ఎనిమిది మంది రూట్ అధికారులను నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. మొత్తం 10, 654 మంది విద్యార్థులకు గాను 8957 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 1697 మంది గైరాజరైనట్లు, జిల్లా వ్యాప్తంగా 84.07% విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన గ్రూప్ ఫోర్త్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆ పరీక్ష చీఫ్ సూపరిండెంట్ వెంకట్రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గ్రూప్ ఫోర్త్ పరీక్షలు నిర్వహించే ముందు ఆ పాఠశాల గేటు వద్ద తనిఖీ చేసి పంపించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పరీక్ష కేంద్రంలో సిటింగ్స్ స్క్వాడ్ భారతి నిర్వహించారని అన్నారు. గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులు మొత్తం 437 మంది ఉన్నారని అందులో ఉదయం 355 మంది అభ్యర్థులు హాజరై 77 మంది గైరహాజరయ్యారని మధ్యాహ్నం ప్రారంభమయ్యే పరీక్షకు 432 మందికి 353 మందిహాజరైనట్లు తెలిపారు.



పేదల పక్షపాతి నరేంద్ర మోడీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్


ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ళ సుపరిపాలన పూర్తయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన మహాసంపర్క అభియాన్‌లో భాగంగా శనివారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో బీజేపీ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి తమిళనాడు రాష్ట్రానికి చెందిన తేనీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మోహన్ దాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అని తెలిపారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు అని అన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయం నుండి నేటి వరకు దేశంలోని 80కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నారు అని తెలిపారు. మహిళల ఆత్మ గౌరవం నిలిపేలా ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించారని, ఉజ్వల యోజన పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా అందరికి ఉచిత వైద్యం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, వెల్కుగొండ రవితేజ, కొమ్ము కుమార స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ సాధనకై ఉద్యమిస్తాం : జేఏసీ నాయకులు

నవతెలంగాణ-ములుగు

ఉద్యోగుల న్యాయపరమైన హక్కుఅయినటువంటి పిఆర్సి సాధనకై ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుంటామని ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై శనివారం జరిగిన అత్యవసర సమావేశంలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మోచేతి నీరు తాగే సంఘాలను తరిమికొట్టవలసిన అవసరం ఉద్యోగులకు ఉందని, అలాంటి సంఘాల బావదరిద్రపు ఆలోచన విధానం వలన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. ఈరోజు జూలై 1 2023 నుండి కొత్త పిఆర్సి అమలులోకి రావాల్సి ఉంది అని కానీ ఇప్పటికే కూడా పిఆర్సి కమిటీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నియమించలేదన్నారు. రాబోయే రోజులలో ములుగు జిల్లా కేంద్రంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పెద్ద ఎత్తున గళం ఎత్తబోతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్మడుగూరి నాగేశ్వరావు, ఏళ్ల మధుసూదన్,(ఎస్టీయు జిల్లా అధ్యక్షులు), గుల్లగట్టు సంజీవ (పిఈఏ జిల్లా అధ్యక్షులు), హట్కర్ సమ్మయ్య(టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు), సర్వర్ అహ్మద్(పిటియు జిల్లా అధ్యక్షులు), జనగాం బాబురావు (ఎస్సీ, ఎస్టీయుఎస్టీఎస్ జిల్లా అధ్యక్షులు), అన్నవరం రవి కాంత్(సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు), బర్మావత్ శ్రీనివాస్ (పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు)అంగోత్ రాజు (పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు), కలాలి మొగిలి (తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి), పాడియా కుమార్ (సిఆర్టియు జిల్లా అధ్యక్షులు), మక్బూల్ పాషా(ఎంఐఎస్ఏ జిల్లా జనరల్ సెక్రెటరీ) తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు సన్మానం



నవతెలంగాణ-గోవిందరావుపేట

డాక్టర్స్ డే సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో సుజాత రోగనిర్ధారణ పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్య అధికారులైన డాక్టర్ సుకుమార్, డాక్టర్ చంద్రకాంత్‌లను సుజాత రోగ నిర్ధారణ పరీక్షా కేంద్రం యజమాని కొండి భార్గవ్ డాక్టర్లని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది ప్రాముఖ్యమైందని అన్నారు. వైద్యో నారాయణ అంటూ వైద్యులను దేవునితో పోలుస్తారు దేవుడు మనుషులకు జన్మనిస్తే వైద్యులు చికిత్స ద్వారా పునర్జన్మ ఇస్తారని పేర్కొన్నారు. వృత్తిలలో పవిత్రమైన వృత్తిగా భావిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని భార్గవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జంపయ్య, ఆర్ఎంపి వెంకన్న, మెడికల్ షాప్ యజమాని సునీల్ పాల్గొన్నారు.